

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 257 | బుధవారం 03 జూన్ 2026 | పేజీలు 8 | వెల : 05




### రుద్రమ్-2 క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన రక్షణశాఖ

- అత్యంత కచ్చితత్వంతో లక్ష్య ఛేదన
- సుఖోయ్-30 ఎంకెఐ యుద్ధ విమానం నుంచి రుద్రమ్-2 క్షిపణి ప్రయోగం
- అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఛేదించిన క్షిపణి

## పుష్కరాలకు ముందే
# పోలవరం పూర్తి



- గోదావరి పుష్కరాలు.. 525 పుష్కర ఘాట్లు
- రూ. 3 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు
- సీఎం చంద్రబాబు అధికారులకు అదేశాలు

**అమరావతి**

గోదావరి పుష్కరాల కోసం రాష్ట్రంలోని పోలవరం, ఏలూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కరాల పనులు జిల్లాల్లో 525 ఘాట్లను పుష్కరాల కోసం సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణపై మంగళవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు వివిధ శాఖలతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అఖండ గోదావరి అభివద్ధి ప్రాజెక్టు సమగ్రంగా ఉండాలి. అత్యంత ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలను నిర్వహించేందుకు అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలి. 2027 గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేసి జాతికి అంకితం చేసేలా చర్యలు. ఇటీవల ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి చేసిన సూచనల్ని పరిగణనలోకి తీసుకుని పనులు చేపట్టాలి. పుష్కరాల నిర్వహణతో పాటు రాజమహేంద్రవరం లాంటి నగరం ఓ మెగాసిటీగా అభివద్ధి అయ్యేలా - మిగతా3లో



### కేరళ పర్యటనకు పర్యాటక శాఖ
# మంత్రి దుర్గేష్

### ప్రతిష్టాత్మక అవార్డు అందుకోనున్న మంత్రి

**అమరావతి**


'బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్'గా ఆంధ్రప్రదేశ్ ఎంపికైన నేపథ్యంలో గురువారం కేరళలో నిర్వహించనున్న కార్యక్రమంలో జీటీఎం ఎక్స్ పో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకోనున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం ఆయన కేరళ బయలుదేరి వెళ్లారు. కూటమి - మిగతా3లో

### కేంద్రం తెచ్చిన మార్పులు.. ఏపీకి ఇబ్బందులు

లాటరైట్ మైన్ వర్గీకరణలో జరిగిన మార్పులపై స్పందించాలి

కేంద్రం గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి సీఎం చంద్రబాబు లేఖ







### బ్లాక్ అండ్ వైట్ సూట్ వేసుకోవడానికి కారణం ఇదే

- డ్రెస్‌కోడ్‌పై సీఎం విజయ్ క్లారిటీ!
- ముఖ్యమంత్రి అయ్యాక విజయ్ తొలి బహిరంగ సభ
- డీఎంకే దుష్ట శక్తి, అన్నాడీఎంకే పతనమైన శక్తి అంటూ ప్రతిపక్షాలపై సీఎం ఫైర్!
- తమిళనాడు ప్రజలు తనను కేవలం ముఖ్యమంత్రిని చేయలేదు
- రాష్ట్రానికి 'ప్రథమ సేవకుడిని' చేశారు

## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా సిద్ధరామయ్య నియామకం

### సీడబ్ల్యూసీ సభ్యుడిగా సిద్ధరామయ్యను నియమించిన అధిష్ఠానం

కర్ణాటక సీఎం పదవికి రాజీనామా చేసిన సిద్ధరామయ్యకు కాంగ్రెస్ పార్టీ కీలక పదవి ఇచ్చింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సభ్యుడిగా నియమించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు.



## తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా
# తప్పులేదు



- తెలంగాణ కాంగ్రెస్ నేతలపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆగ్రహం
- రాష్ట్రానికి అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదని ధ్వజం
- తెలంగాణలో ప్రజలు నమ్మేవరకు పనిచేస్తామని ప్రకటన
- తెలంగాణలో జనసేన ఉంటుంది - మేం పోటీచేసి తీరుతాం
- 2029 ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటన
- బీజేపీ తనతో కలిసి వస్తుందో లేదో తెలియదని వెల్లడి
- జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రాంతీయ వాదం మాట్లాడవచ్చా



### 'మక్కల్ శక్తి అయ్యక్కం' అన్నామలై కొత్త పార్టీ పేరు ఇదేనా?

- పుట్టినరోజు నాడే ముహూర్తమా?
- అన్నామలై కొత్త పార్టీని పెట్టబోతున్నట్లు తమిళనాడులో జోరుగా ప్రచారం
- తన పుట్టిన రోజు నాడు కొత్త పార్టీని స్థాపిస్తారని ఊహాగానాలు
- మరో రెండు రోజుల్లో రానున్న క్లారిటీ

## దేశ ప్రగతికి ఆరోగ్య సంరక్షణే
# కేంద్ర బిందువు

- ఎన్టీఆర్ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్
- పలువురు విద్యార్థులకు పట్టాలు ప్రదానం
- అందరికీ సమానంగా చేరువయ్యే వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోంది
- వైద్య రంగానికి విశిష్ట సేవలను యూనివర్సిటీ అందించింది




**విజయవాడ**

ఆరోగ్య సంరక్షణ దేశ ప్రగతికి కేంద్ర బిందువుగా మారిందని, నాణ్యమైన, అందుబాటులో ఉండే, అందరికీ సమానంగా చేరువయ్యే వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోం దని రాష్ట్ర గవర్నర్, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 29వ, - మిగతా3లో

## భారత్-నేపాల్ సరిహద్దు వివాదం

- మూడో పక్షం జోక్యానికి నో ఛాన్స్?
- నేపాల్‌తో బార్డర్ విషయంపై స్పందించిన భారత్
- పొరుగు దేశం నేపాల్‌తో సరిహద్దు వివాదాల పరిష్కారానికి తృతీయ పక్షాలు అవసరం లేదని వెల్లడి
- ఇరు దేశాల ద్వైపాక్షిక యంత్రాంగాలు ఉన్నాయన్న ఇండియా



# తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదు



ఆంధ్రలో తనను తిరగనివ్వం అంటే వారాహికి అనుమతి ఇచ్చింది తెలంగాణ ప్రజలేనని జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తనకు ఎన్నోసార్లు తెలంగాణ ప్రజలు అండగా నిలిచారని కొనియాడారు. తెలంగాణలో పార్టీ బలోపేతం చేయాలని తమ నాయకులు చాలాసార్లు అడిగారని గుర్తు చేశారు. ఆంధ్రలోనే అధికారం కోరుకోని వాడిని, తెలంగాణలో అధికారం ఎందుకు కోరుతానని ప్రశ్నించారు. తనకు అధికారంపై ప్రేమ కాదని, మార్పుపై ప్రేమ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదు**

తెలంగాణ ప్రజలకు ఆంధ్రపై విద్వేషం లేదని పవన్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే ఒక్క ఏపీ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదని, హైదరాబాద్‌లో ఎలా అడుగుపెడతావని, ఇక్కడ మీకేం పని అని అడుగుతున్నారని తెలిపారు. తనను అడిగేందుకు మీరు ఎవరు? ప్రశ్నించారు. బెదిరించే వాళ్ల అయ్య జాగీరా తెలంగాణ అని నిలదీశారు. బెదిరింపులకు లొంగిపోయేవాడిని కాదని పేర్కొన్నారు. తనకు తెలంగాణలో కంటే ఆంధ్రలోనే బెదిరింపులు ఎక్కువని గుర్తు చేశారు. తెలంగాణ అద్భుతంగా ఉండాలని కోరుకునే వాడినని, తన ఇంటి అడ్రస్ అందరికీ తెలియాలనే ప్రెస్‌మీట్ ఇక్కడ పెట్టానని పేర్కొన్నారు. మీ ఇష్టానికి మాట్లాడితే తాను భయపడాలా అని నిలదీశారు.

**ప్రతి సమస్యకు ఆంధ్రవారే కారణమా?**

తాను ఇప్పటివరకు ఒక్క తెలంగాణ నాయకుడిని కూడా ఒక్క మాట అనలేదని, తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని, ఎన్నోసార్లు తగ్గి ఉన్నానని గుర్తు చేశారు. ఒక విశ్లేషకుడి వ్యాఖ్యల వల్ల గొడవ మొదలైందని అన్నారు. ఆ విశ్లేషకుడిపై కేసులు పెట్టిన విషయం మొదట్లో తనకు తెలియదని గుర్తు చేశారు. తనకు తెలిశాక కేసులు వద్దు వదిలేయమని చెప్పానని, ఆ తర్వాత ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టి తనని తిట్టారని తెలిపారు. తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రవారే కారణమా అని నిలదీశారు.

**ఉరితీసినా తప్పులేదు**

ప్రత్యేక తెలంగాణ కోరుకున్న మర్రి చెన్నారెడ్డి వల్లే సినీ ఇండస్ట్రీ చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిందని , తెలుగు ప్రజలు 50 ఏళ్లు కలిసి ఉన్న రాజధాని హైదరాబాద్ అని పవన్ గుర్తు చేశారు. తెలంగాణకు అన్యాయం చేసిన పాలకులను ఉరితీసినా తప్పులేదని అన్నారు. పాలకులు వేరు, ప్రజలు వేరు, పాలకులను తిట్టండి.. ప్రజలను కాదని అన్నారు.

**ఆ భూమి మీరే తీసుకోండి**

దేశంలో ఎన్నో ప్రాంతాల్లో తెలుగు వారు ఉన్నారని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. అక్కడి ప్రజలు మన తెలుగు ప్రజలను పంపిస్తే మన పరిస్థితి ఏంటి? ప్రశ్నించారు. తాను చెరువును ఆక్రమించుకున్నాననే ఆరోపణలు వస్తున్నాయని, సీఎంకు చెబుతున్నా తాను కబ్జా చేసినట్లు తేలితే మీరే తీసుకోండని సూచించారు. ఇలాంటి విశ్లేషకుల వల్లే కమ్యూనిజం చచ్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గద్దర్ బతికున్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారని నిలదీశారు. గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే 2 రోజుల్లో కొనిచ్చానని అన్నారు. గద్దర్ బతికి ఉన్న రోజుల్లో ఆయనకు మీరు ఏం చేశారు? ప్రశ్నించారు. తనకు ఎంత నిబద్ధత లేకపోతే కొండగట్టుకు రూ.30 కోట్లు ఇప్పిస్తా, తనకు ఎంత నిబద్ధత లేకపోతే వరదల సమయంలో రూ.కోటి విరాళం ఇస్తానని పేర్కొన్నారు.

మొదటి కేసు తెలంగాణలోనే నమోదైంది : వైఎస్ఆర్ బతికి ఉన్నప్పుడు మీ గొంతులంతా ఏమయ్యాయని పవన్ నిలదీశారు. తనపై మొదటి కేసు తెలంగాణలోనే నమోదైందని గుర్తు చేశారు. మీరు మమ్మల్ని భయపెట్టాలని చూస్తే భయపడే వాళ్లం కాదని స్పష్టం చేశారు. నువ్వు తెలంగాణలో ఎలా తిరుగుతావని కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని, వైఎస్ బతికి ఉన్నప్పుడు ఇదే కాంగ్రెస్ నేతలు ఊడిగం చేశారని, తెలంగాణకు వ్యతిరేకమని వైఎస్ బహిరంగంగా చెప్పినా ఆయనకే ఊడిగం చేశారని అన్నారు.

కాంట్రాక్టర్లు రెండు ప్రాంతాల్లో బాగానే ఉన్నారు : కేసీఆర్ ఏపీలో బీఆర్ఎస్ శాఖ పెట్టినప్పుడు స్వాగతించామని, జనసేన మాజీ నాయకులను బీఆర్ఎస్‌లోకి తీసుకున్నా స్వాగతించానని గుర్తు చేశారు. కేవలం 2 వేల మందితో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇవ్వరా?, విశ్లేషకులు ఇష్టానుసారం మాట్లాడినా తమ అభిప్రాయం చెప్పకూడదా? అని ప్రశ్నించారు. ఆంధ్రలో తెలంగాణ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారని, తెలంగాణలో ఆంధ్ర కాంట్రాక్టర్లు కూడా బాగానే ఉన్నారని పేర్కొన్నారు.

"వైఎస్ఆర్ బతికి ఉన్నప్పుడు మీ గొంతులంతా ఏమయ్యాయి. నాపై మొదటి కేసు తెలంగాణలోనే నమోదైంది. మీరు మమ్మల్ని భయపెట్టాలని చూస్తే భయపడే వాళ్లం కాదు. నువ్వు తెలంగాణలో ఎలా తిరుగుతావని కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారు. వైఎస్ బతికి ఉన్నప్పుడు ఇదే కాంగ్రెస్ నేతలు ఊడిగం చేశారు. తెలంగాణకు వ్యతిరేకమని వైఎస్ బహిరంగంగా చెప్పినా ఆయనకే ఊడిగం చేశారు"

తెలంగాణలో జనసేన ఉంటుంది – మేం పోటీచేసి తీరుతాం

తెలంగాణలో జనసేన ఉంటుందని, తాము పోటీచేసి తీరుతామని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. 2029 ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో బీజేపీ తనతో కలిసి వస్తుందో లేదో తెలియదని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జనసేన తప్పకుండా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. పునర్నిర్మాణ సభ పేరు మా నేతలు పెట్టారని, తాను పెట్టలేదని తెలిపారు. హైదరాబాద్?లోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**విభజించిన తీరు తప్పని చెప్పా**

తాను తెలంగాణకు వ్యతిరేకిని కాదని విభజించిన తీరుకు మాత్రమే వ్యతిరేకమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశామని గుర్తు చేసుకున్నారు. తెలంగాణపై తమది కొత్తగా వచ్చిన ప్రేమ కాదని, ప్రత్యేక రాష్ట్రం కావాలన్న వాదన కంటే ముందే తాము తెలంగాణ గురించి మాట్లాడామని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలలా తిరిగిన వ్యక్తిని అని పవన్‌కల్యాణ్ తెలిపారు. ఇప్పుడు తనను విమర్శించే వాళ్లు ఆదిలాబాద్ అడవుల్లో ఎప్పుడూ తిరగలేదని, తాను తిరిగానని అన్నారు. సామాజిక తెలంగాణ రావాలని చెప్పి మరీ వచ్చానని, పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని చెప్పానని పేర్కొన్నారు. "ఇప్పటి వరకు నిర్ణయించుకోలేదు. మీరు అంటున్నారు గనక చెబుతున్నా. తెలంగాణలో జనసేన ఉంటుంది. మేం ఇక్కడ పోటీ చేస్తాం. అవసరమైతే తెలంగాణలో నేనే తిరుగుతాను. మేమే తిరుగుతాం. ప్రతి సమస్య మీద మాట్లాడతాం. ప్రతి అన్యాయాన్ని ఎదుర్కొంటాం. నా తెలంగాణ భారతదేశంలో అంతర్భాగం. మీరు బెదిరిస్తే భయపడం. తెలంగాణను వ్యతిరేకించిన వారే పదవుల్లో కూర్చొన్నారు. వ్యతిరేకించినవారే ఎమ్మెల్యేలు అయ్యారు"

**ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరం**

రాహుల్, ప్రియాంక దక్షిణాదిలో ఎక్కడైనా పోటీ చేయవచ్చా? పవన్ ప్రశ్నించారు. ఇందిరాగాంధీ మెదక్‌లో పోటీ చేశారని గుర్తు చేశారు. ప్రాంతీయ వాదమే, కాంగ్రెస్ వాదమా?, కాంగ్రెస్ పార్టీకి ఒక పద్ధతి అంటూ ఉందా?, జాతీయ పార్టీ ప్రాంతీయ వాదం మాట్లాడవచ్చా?, ఇతర రాష్ట్రాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు తీసుకుని వెళ్లాలా? అంటూ పలు ప్రశ్నలు సంధించారు. పాశం యాదగిరి వంటి వారు కూడా తనను తిడితే బాధేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ఇంట్లో పాశం యాదగిరితో గతంలో చాలాసార్లు చర్చించానని గుర్తు చేశారు. మీరు భయపెట్టే కొద్దీ మా గుండె మరింత గట్టిపడుతుందని అన్నారు. తెలంగాణ నేల నేర్పించిన విలువలనే పార్టీ సిద్ధాంతాలుగా పెట్టుకున్నానని తెలిపారు. ప్రాంతీయత పేరుతో జాతీయవాదాన్ని బలహీనపరిస్తే జనసేన అంగీకరించదని స్పష్టం చేశారు. ప్రాంతీయవాదం తీసుకువస్తే దేశ సుస్థిరత దెబ్బతింటుందని అన్నారు. ఉగ్రవాదం కంటే ప్రాంతీయవాదం హానికరమని వెల్లడించారు. ఇది భారతదేశం అనుకున్నారా? పాకిస్థాన్, పాలస్తీనా అనుకున్నారా? అని ప్రశ్నించారు.

**మళ్లీ గడీల పాలన తీసుకువస్తారా?**

సీపీఎం, ఎంఐఎం తెలంగాణను వ్యతిరేకించాయని, తెలంగాణ ఏర్పాటును సీపీఎం, ఎంఐఎం వ్యతిరేకించాయని పవన్ తెలిపారు. సీపీఎం, ఎంఐఎంను మీరెందుకు ప్రశ్నించరని, జనసేనను మాత్రం ఎందుకు ప్రశ్నిస్తున్నారని నిలదీశారు. తాను ప్రెస్‌మీట్ పెడితే శాంతిభద్రతల సమస్య అవుతుందా?, మళ్లీ గడీల పాలన తీసుకువస్తారా? అంటూ పవన్ ప్రశ్నించారు. చనిపోయేందుకు సిద్ధపడే పార్టీ పెట్టానని, వైఎస్ బతికి ఉన్నప్పుడు లేవని గొంతులు ఇప్పుడు లేస్తున్నాయని వెల్లడించారు. ఎంఐఎం వ్యతిరేకించాయని పవన్ తెలిపారు. సీపీఎం, ఎంఐఎంను మీరెందుకు ప్రశ్నించరని, జనసేనను మాత్రం ఎందుకు ప్రశ్నిస్తున్నారని నిలదీశారు. తాను ప్రెస్‌మీట్ పెడితే శాంతిభద్రతల సమస్య అవుతుందా?, మళ్లీ గడీల పాలన తీసుకువస్తారా? అంటూ పవన్ ప్రశ్నించారు. చనిపోయేందుకు సిద్ధపడే పార్టీ పెట్టానని, వైఎస్ బతికి ఉన్నప్పుడు లేవని గొంతులు ఇప్పుడు లేస్తున్నాయని వెల్లడించారు.

# సత్యసాయి జిల్లా హైవే టెండర్లలో రిగ్గింగ్ కలకలం



**అనంతపురం** : శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్వహణ టెండర్ల చుట్టూ అలుముకున్న అవినీతి నీడలు ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీకి చేరాయి. ఔఈ-42, ఔఈ-340 రహదారులతో పాటు పలు ఆర్ఓబీ ల నిర్వహణ కోసం కేటాయించిన రూ. 10.69 కోట్ల షార్ట్ టర్మ్ మెయింటెనెన్స్ టెండర్లలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అండదండలతో కొన్ని నిర్మాణ సంస్థలు కుమ్మక్కై, అర్హత గల కాంట్రాక్టర్లను ఉద్దేశపూర్వకంగా తప్పించడమే కాకుండా, ప్రభుత్వ ఖజానాను లూటీ చేసేందుకు పక్కా స్కెచ్ వేశాయన్నది ఈ వివాదంలోని ప్రధానాంశం. శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్వహణ ప్రక్రియ పారదర్శకతకు పాతర వేస్తూ సాగుతోందన్న విమర్శలు వస్తున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఈ పనుల కోసం టెండర్లు ఆహ్వానించిన తరుణంలో, క్షేత్రస్థాయిలో ఉన్న కొందరు ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక 'రింగ్'గా ఏర్పడ్డారు. తాము అనుకున్న సంస్థలకే ఈ టెండర్లు దక్కేలా, నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ఈ ప్రక్రియలో పాల్గొన్న ఇతర సంస్థలను 'టెక్నికల్ గ్రౌండ్స్' పేరుతో అనర్హులుగా ప్రకటించి, పోటీ లేకుండా ఏకపక్షంగా టెండర్లను ముగించేందుకు యత్నించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ మొత్తం వ్యవహారంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ పాత్రపై తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్ట్ సంస్థలతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుని, టెండర్ అంచనాలను కృత్రిమంగా పెంచి చూపడం ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లేలా చేశారని ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి రోడ్డు నిర్వహణకు అయ్యే ఖర్చు కంటే అంచనాలను రెట్టింపు చేసి చూపించడం వెనుక పెద్ద ఎత్తున కమిషన్ల పంపిణీ జరిగిందనే సమాచారం వెలుగులోకి వచ్చింది. కొంతమంది నిజాయితీ గల కాంట్రాక్టర్లు బిడ్డింగ్‌లో పాల్గొనకుండా అడ్డుకోవడం ఈ రిగ్గింగ్‌లో కీలక ఘట్టమని తెలుస్తోంది. కేవలం కాగితాల మీద మాత్రమే పనులు చూపించి, క్షేత్రస్థాయిలో అరకొర పనులతో బిల్లులు డ్రా చేసేలా ఈ టెండర్ల రూపకల్పన జరిగిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రోడ్ల నిర్వహణ పేరుతో అత్యవసరంగా నిధులు మంజూరు చేయించుకుని, ఆ తర్వాత నాణ్యత లేని పనులతో సరిపెట్టేందుకు ఈ నెట్‌వర్క్ సిద్ధమైంది. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల నుంచి టెక్నికల్ టీమ్ వరకు అందరూ ఏకమై ఈ అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆందోళన నిరుద్యోగ కాంట్రాక్టర్లలో వ్యక్తమవుతోంది. ఇది ప్రజాధనాన్ని నిలువునా దోచుకోవడమేనని స్థానిక నేతలు మండిపడుతున్నారు. ఈ అక్రమాలపై ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ కి , ఆ శాఖ కార్యదర్శికి బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధ రెడ్డి ఫిర్యాదు చేశారు. అత్యంత విలువైన ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా ఉండాలంటే, కేంద్ర విజిలెన్స్ కమిషన్ రంగంలోకి దిగి లోతైన విచారణ జరపాలని డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి. టెండర్ల బిడ్డింగ్ ఓపెన్ చేయడానికి ముందే ఈ ప్రక్రియను నిలిపివేసి, ప్రతి అంచనాను మళ్లీ వెరిఫై చేయించాలని బాధితులు కోరుతున్నారు. అవినీతి అధికారుల బండారం బయటపడాలంటే టెక్నికల్ ఆడిట్ ఒక్కటే మార్గమని నిపుణులు సూచిస్తున్నారు.ప్రస్తుతం ఈ ఫైల్ ఢిల్లీలోని ఉన్నతాధికారుల పరిశీలనలో ఉంది. ఒకవేళ విచారణలో అక్రమాలు జరిగినట్లు తేలితే, సంబంధిత అధికారులపై వేటు పడటంతో పాటు టెండర్లను రద్దు చేసే అవకాశం ఉంది. జాతీయ రహదారుల నాణ్యతతో రాజీపడి, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ సాగుతున్న ఈ రిగ్గింగ్ మాఫియాపై కేంద్రం ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. ఈ వ్యవహారం శ్రీ సత్యసాయి జిల్లాలో రియల్ ఎస్టేట్, కాంట్రాక్టు రంగాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ సాగుతున్న ఈ రిగ్గింగ్ మాఫియాపై కేంద్రం ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. ఈ వ్యవహారం శ్రీ సత్యసాయి జిల్లాలో రియల్ ఎస్టేట్, కాంట్రాక్టు రంగాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది.

## పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి

-మొదటిపేజీ తరువాయి

పనులు చేపట్టాలని సూచనలు. కేవలం పుష్కరాలకు మాత్రమే పనులు పరిమితం చేయకుండా ప్రస్తుతం కల్పిస్తోన్న మౌలిక వసతులు గోదావరి పరివాహక ప్రాంతానికి ఆస్తిగా మారాలి. రాష్ట్రంలో 212 కిలోమీటర్ల పొడవున ప్రవహిస్తోన్న గోదావరి నది. పోలవరం జిల్లా గుండాలలో మొదటి పుష్కర ఘాట్. కోనసీమ జిల్లా అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడలోని గోవాలంక, పశ్చిమగోదావరిలోని నర్సాపురంలో చివరి ఘాట్ నిర్మాణ ప్రతిపాదనలు. ప్రస్తుతం ఉన్న 288 ఘాట్లతో సహా కొత్తగా 237 ఘాట్లను నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు. ఈసారి పుష్కరాల్లో పుణ్య స్నానాల కోసం 9 నుంచి 10 కోట్లమంది భక్తులు వస్తారని అంచనా. పుష్కర ఘాట్లు, రహదారులు, టెంట్లు, మరుగుదొడ్లు సహా ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం పనులు చేపట్టేలా ప్రతిపాదనలు. రాజమహేంద్రవరం, నర్సాపురం సహా వివిధ పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ పరిధిలో రూ.1,974 కోట్ల వ్యయంతో 1,660 పనులు. పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శాఖ పరిధిలో రూ.1,080 కోట్ల విలువైన 1140 పనులు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1991లో 1.2 కోట్ల మంది భక్తుల పుష్కరస్నానాలు. 2003లో 5 కోట్ల మంది, 2015లో నవ్యాంధ్ర ప్రదేశ్‌లో 4.86 కోట్ల మంది భక్తుల పుష్కర స్నానాలు. గత పుష్కరాల్లో ఒక్క రోజులో అత్యధికంగా 58.26 లక్షల మంది భక్తుల పుష్కర స్నానం. ఈసారి ఒక్కరోజులో 1 కోటి మంది పుణ్య స్నానాలు ఆచరిస్తారని అంచనా. ప్రస్తుతం 4.5 కిలోమీటర్ల మేర పొడవైన పుష్కర ఘాట్లు. కొత్తగా నిర్మించే వాటితో కలిపి ఘాట్‌ల పొడవు 9.9 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ప్రభుత్వం. అత్యధికంగా తూర్పుగోదావరి , కోనసీమ జిల్లాల్లో 150కి పైగా పుష్కర ఘాట్ ల నిర్మాణం. ఇప్పటికే రూ.211.97 కోట్లకు సంబంధించి 132 పనులకు అనుమతులు మంజూరు చేసిన ప్రభుత్వం. ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, శానిటేషన్, తాగునీరు, భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచన. సమీక్షకు హాజరైన మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, పి.నారాయణ, అనిత, మంత్రి నిమ్మల రామానాయుడు, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ జి.సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతికి ఆరోగ్య సంరక్షణే కేంద్ర బిందువు

-మొదటిపేజీ తరువాయి

30వ సంయుక్త స్నాతకోత్సవాలకు ఆయన అధ్యక్షత వహించి స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. వైద్య విద్య, ఆరోగ్య మౌలిక వసతుల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య విద్య, ఆరోగ్య మౌలిక వసతులు, ప్రజారోగ్య సేవల విస్తరణ ద్వారా ఈ లక్ష్య సాధనకు కషి చేస్తోందని గవర్నర్ తెలిపారు. వైద్య రంగానికి విశిష్ట సేవలను యూనివర్సిటీ అందించిందన్నారు.. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం వైద్య, ఆరోగ్య విజ్ఞాన విద్యలో విశిష్టమైన వారసత్వాన్ని నిర్మించుకుందని, వైద్యులు, దంతవైద్యులు, నర్సులు, ఫార్మసిస్టులు, ఫిజియోథెరపిస్టులు, అనుబంధ ఆరోగ్య నిపుణులను తీర్చిదిద్దుతూ దేశ విదేశాల్లో ఆరోగ్య సేవల బలోపేతానికి దోహదపడిందని గవర్నర్ కొనియాడారు. విద్యార్థులు ప్రజాసేవ, మానవ గౌరవ పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. డీఎండీసీ కేంద్రం ఏర్పాటు అభినందనీయం అని అన్నారు. విశ్వ విద్యాలయంలో సమీకత వ్యాధి పర్యవేక్షణ కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన "డిసీజ్ మోడలింగ్ అండ్ డెసిషన్ ఇంటెలిజెన్స్ సెంటర్‌ను గవర్నర్ అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ సంస్థల సహకారంతో వ్యాధుల అంచనా, విశ్లేషణ, నిర్ణయాల రూపకల్పనలో నిపుణులను తీర్చిదిద్దే ఈ కేంద్రం శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. 29వ స్నాతకోత్సవ ముఖ్య అతిథి, హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రుల అరిథ్మియా, ఎలక్ట్రోఫిజియాలజీ సేవల డైరెక్టర్ డాక్టర్ సి. నరసింహన్‌కు గౌరవ డాక్టర్ ఆఫ్ సైన్స్ పట్టా ప్రదానం చేశారు. 30వ స్నాతకోత్సవంలో హైదరాబాద్ అపోలో ఆసుపత్రుల కార్డియాక్ సైన్సెస్ విభాగం డైరెక్టర్, హెచ్‌వోడీ డాక్టర్ పి.సి. రాత్ కు గౌరవ డాక్టర్ ఆఫ్ సైన్స్ పట్టా ప్రదానం చేశారు. అనంతరం ఉపకులపతి డాక్టర్ పి. చంద్రశేఖర్ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను జ్ఞాపికతో సత్కరించారు.

## కేంద్రం తెచ్చిన మార్పులు.. ఏపీకి ఇబ్బందులు

**అమరావతి**

లాటరైట్ మైన్ వర్గీకరణకు సంబంధించి కేంద్రం ప్రభుత్వం చేపట్టిన మార్పుల కారణంగా ఏపీకి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, వాటిపై స్పందించి తగు నిర్ణయం తీసుకోవాలని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం చంద్రబాబు మంగళవారం లేఖ రాశారు. అందులోని అంశాలు ఇలా ఉన్నాయి.. లాటరైట్‌లో అల్యూమినియం శాతం 20% లేదా అంతకంటే ఎక్కువ ఉంటే, దాన్ని ఉప ఖనిజంగా కాకుండా బాక్సైట్ గా పరిగణించాలంటూ ఇటీవల కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మార్పుల వల్ల ఏపీ ఎదుర్కొంటున్న ఇబ్బందులను లేఖలో ప్రస్తావించిన సీఎం చంద్రబాబు. కేంద్రం నిర్ణయం వల్ల ఏపీలో గనుల లీజుల ప్రక్రియ స్తంభించిపోయిందని వెల్లడి. కొత్త నిబంధనలతో గతంలో మైనర్ మినరల్ కింద ప్రాసెస్ చేసిన 402 గనుల లీజు దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టిందని కేంద్రం దష్టికి తీసుకెళ్లిన ముఖ్యమంత్రి. నిలిచిపోయిన వాటిలో 19 లెటర్ ఆఫ్ ఇంటెంట్ దరఖాస్తులు, 113 ప్రభుత్వ భూముల దరఖాస్తులు, 255 అటవీ భూముల దరఖాస్తులు, 15 పట్టా భూముల దరఖాస్తులు ఉన్నాయని వివరించిన సీఎం. పాత నిబంధనల మేరకు అప్లికేషన్ ఫీజులు, భూముల కొనుగోళ్లు, అటవీ అనుమతుల కోసం వందలాది మంది దరఖాస్తుదారులు కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని లేఖలో ప్రస్తావించిన సీఎం. గతంలో మైకా, క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్, బారైట్స్ ఖనిజాలను మైనర్ నుంచి మేజర్ ఖనిజాలుగా మార్చినప్పుడు కేంద్రం సేవింగ్ క్లాజ్ ఇచ్చిందని లేఖలో గుర్తు చేసిన సీఎం చంద్రబాబు. ఇప్పుడు అదే తరహాలో లాటరైట్ ఖనిజానికి కూడా సేవింగ్ క్లాజ్ ఇచ్చి, పెండింగ్‌లో ఉన్న 402 దరఖాస్తులను పాత రూల్స్ కిందనే ప్రాసెస్ పూర్తి 2 ఏళ్లు వెసులుబాటు ఇవ్వాలని కోరుతూ సీఎం లేఖ. సడలింపు ఇస్తే వందలాది మంది దరఖాస్తుదారులకు ఆర్థిక నష్టం తప్పుతుందని, కోర్టు వివాదాలు రావని లేఖలో వివరించిన ముఖ్యమంత్రి. సేవింగ్ క్లాజ్ అమలు చేస్తే సిమెంట్, ఐరన్ ఓర్, రోడ్డు నిర్మాణ పరిశ్రమలకు ముడిసరుకు కొరత లేకుండా ఉపాధి నిలబడుతుందని సీఎం చంద్రబాబు తన లేఖలో స్పష్టం చేశారు.


## కేరళ పర్యటనకు పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ పర్యాటక సంస్కరణలకు జాతీయ గుర్తింపు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ 'బ్రాండ్ ఏపీ'కి దక్కిన అరుదైన పురస్కారంగా ఇప్పటికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే. నూతన టూరిజం పాలసీ, పారిశ్రామిక హోదాతో మారిన గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై అదరగొట్టిన 'బ్రాండ్ ఏపీ'.. కూటమి ప్రభుత్వంలో మారిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక ముఖచిత్రం అని మంత్రి దుర్గేష్ అన్నారు. కార్యక్రమం అనంతరం 5న తిరువనంతపురం నుండి మంత్రి ముంబయి పర్యటనకు బయలుదేరి వెళ్తారు.

## అంతర్జాతీయ చెస్ పోటీలకు రండి!
## -- మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి ఆహ్వానం

**అమరావతి :** అమరావతిలో బుధవారం నిర్వహించనున్న అమరావతి ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ ఓపెన్ అండ్ బిలో చెస్ టోర్నమెంట్స్ పోటీలకు రావాలని రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ మరియు వీఐటీ--ఏపీ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్నారుఏ. రాష్ట్రంలో చెస్ క్రీడ అభివద్ధికి ఇటువంటి అంతర్జాతీయ స్థాయి పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



ముఖ్య అతిథిగా టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ మరియు వీఐటీ--ఏపీ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్నారుఏ. రాష్ట్రంలో చెస్ క్రీడ అభివద్ధికి ఇటువంటి అంతర్జాతీయ స్థాయి పోటీలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# సమస్యల పరిష్కరమే ధ్యేయంగా వార్డుల్లో పర్యటన

## - వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల కదిలించే వార్త జూన్ 2** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలపై మాజీ మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి , పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి మరియు వైసిపి నాయకులుపర్యటించారు. మంగళవారంజయమ్మ కాలనీ, అహోబిలాపురం లో డ్రైనేజీ మంచి నీటి సమస్యలపై ప్రజల నుండి పలు వినతి మేరకు స్వయంగా వార్డులోకి వెళ్లి పరిశీలించి మున్సిపల్ అధికారులకు తెలిపి వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వై ఎస్ మనోహరరెడ్డి మాట్లాడుతూపులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామని,అధికారులతో చర్చించి, సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని, వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోడి రమణ, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ వైసిపి నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరిలోనూ సేవాభావం అలవర్చుకోవాలి

## - ఫోటోగ్రాఫర్ బాబు కుటుంబానికి ఆర్థిక సహాయం



**పులివెందుల కదిలించే వార్త జూన్ 2** పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట చిన్నన్న రూముల్లో నివాసముతున్న ఫోటోగ్రాఫర్ బాబు గుండెపోటుతో వారం రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల వైయస్సార్ ఫోటోఅసోసియేషన్ యూనియన అధ్యక్షుడు అల్లబకాస్. గౌరవ అధ్యక్షులు శివారెడ్డి ప్రసాద్ సుధాకర్ చిన్న యోగి ఆధ్వర్యంలో మంగళవారం బాబు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులైన భార్య పిల్లలకు 34000 నగదులతో పాటు నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ ఫోటో యూనియన్ లో ప్రతి ఒక్కరు సేవా దృక్పథం అలవర్చుకొని యూనియన్ లో ఎవరికైనా ప్రమాదవశాత్త సంఘటనలు జరిగితే వారి కుటుంబ సభ్యులకు ఆసరాగా అండగా నిలబడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కేశవ శివ సురేంద్ర దస్తగిరి పరమేష్ ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

## - కోర్ కమిటీ సమావేశంలో వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి





**కడప, కదిలించే వార్త జూన్ 2:** రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన ఉద్యమాలు, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై నిర్వహించిన వైఎస్సార్సీపీ కోర్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి పాల్గొని పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు.సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను పెంపొందించడం, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ శ్రేణులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా డి.వి. శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ ప్రజల ఆశయాలతో ఏర్పడిన పార్టీ అని, ప్రజా సంక్షేమమే పార్టీ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండి వారి తరఫున పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో రైతులు, కూలీలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.పార్టీ అధినేత ఆలోచనలకు అనుగుణంగా ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలకు చేరువ కావాలని, పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.అదేవిధంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా పార్టీ తరఫున ఉద్యమాలు, నిరసనలు చేపట్టే అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు నిర్ణయించారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ బలోపేతానికి సంబంధించిన తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి, పార్టీ అభివృద్ధికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నాయకులు తెలిపారు.

# ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు 44,104 దరఖాస్తులు

## - ప్రత్యేక కేటగిరీ ధృవీకరణకు షెడ్యూల్ విడుదల - జూన్ 12 న ఎంపిక జాబితా విడుదల.

## - ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ అమరేంద్ర కుమార్.




**వేంపల్లె కదిలించే వార్త జూన్ 02** ఇడుపులపాయ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ లో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకు సంబంధించి మొత్తం 44,104 దరఖాస్తులు అందినట్లు ప్రవేశాల కన్వీనర్ డా. అమరేంద్ర కుమార్ తెలిపారు. ప్రత్యేక కేటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధృవీకరణ కోసం ప్రత్యేక షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు వెల్లడించారు. ప్రత్యేక కేటగిరీలకు చెందిన అభ్యర్థుల ధృవీకరణ కార్యక్రమం ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. బిఎస్ జి, సిఏపి, ఎన్ సిసి , స్పోర్ట్స్ కేటగిరీల అభ్యర్థులను తేదీల వారీగా విభజించి ధృవీకరణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని సంబంధిత విధ్యార్థులకు ఈ-మెయిల్, ఎస్ఎంఎస్‌ల ద్వారా తెలియజేయడంతో పాటు, ధృవీకరణకు ఎంపికైన వారి జాబితాను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. జూన్ 5న సిఏపి కేటగిరీకి చెందిన 85 మంది, ఎన్ సిసి కేటగిరీకి చెందిన 497 మంది, స్పోర్ట్స్ కేటగిరీకి చెందిన 167 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 749 మందికి ధృవీకరణ నిర్వహించనున్నారు. జూన్ 6న సిఏపి కేటగిరీలో 97 మంది, ఎన్ సిసి లో 487 మంది, స్పోర్ట్స్‌లో 164 మంది అభ్యర్థులు సహా మొత్తం 748 మందికి ధృవీకరణ చేపట్టనున్నారు. అదేవిధంగా జూన్ 8న బిఎస్ జి కేటగిరీకి చెందిన 282 మంది, సిఏపి లో 55 మంది, ఎన్ సిసి లో 305 మంది, స్పోర్ట్స్‌లో 119 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 761 మందికి ధృవీకరణ నిర్వహించనున్నారు. పి హెచ్ కేటగిరీ కింద మొత్తం 195 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. ఈ కేటగిరీకి సంబంధించిన ధృవపత్రాలను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ద్వారా ధృవీకరించనున్నందున, పిహెచ్ అభ్యర్థులు పై ప్రత్యేక కేటగిరీ ధృవీకరణకు హాజరుకావాల్సిన అవసరం లేదని తెలిపారు. మొత్తంగా ప్రత్యేక కేటగిరీ కింద 2,453 మంది అభ్యర్థులు ఉండగా, అందులో ఎన్ సి సి కేటగిరీలో అత్యధికంగా 1,289 మంది ఉన్నారు. స్పోర్ట్స్ కేటగిరీలో 450 మంది, బిఎస్ జి లో 282 మంది, సిఏపి లో 237 మంది, పిహెచ్ కేటగిరీలో 195 మంది అభ్యర్థులు ఉన్నట్లు వెల్లడించారు. ప్రత్యేక కేటగిరీ ధృవీకరణ కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా, ఆర్జీయూకేటీ ప్రవేశాలకు సంబంధించిన ఎంపిక జాబితాను జూన్ 12న విడుదల చేయనున్నట్లు కన్వీనర్ డా. అమరేంద్ర కుమార్ తెలిపారు.

# విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలి

## - ఎఇఓ - స్టాలిన్ ఐజాక్



**వేంపల్లె కదిలించే వార్త జూన్ 02**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం పథకంలో రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఎఇఓ-2 స్టాలిన్ ఐజాక్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మధ్యాహ్నం భోజనం పథకంపై వంట ఏజెన్సీలకు, వంట సహాయకులకు వంటలో మెళకువులపై మిడ్ డే మిల్స్ ఇన్ చార్జ్ కవిత ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభం అయిన తర్వాత ప్రతి వంట ఏజెన్సీ విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించేందుకు మెళకువులను నేర్చుకోవాలని కోరారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత అనేది తప్ప కుండా ఉండాలని సూచించారు. ఆకు కూరలతో కూడిన పౌష్టికాహారం అందించేందుకు సహకరించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడ నాణ్యతగా గల బియ్యాన్ని సరఫరా చేస్తున్నదని దానికి తగ్గట్టుగా భోజనం చేయాలని తెలిపారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తెలిపారు. వంట గదులను కూడ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. శుభ్రతతో వంటలను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు దస్తగిరి బాబు, మిడ్ మిల్స్ ఇన్ చార్జ్ కవిత, ఐఇఆర్టీ సుజాత, సిఆర్ పిలు నాగరాణి, సూర్య కుమారి, వంట ఏజెన్సీలు, వంట సహాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో వ్యక్తి మృతి



లింగాల క్రైమ్ కదిలించే వార్త జూన్ 2

లింగాల మండలం అంబకపల్లి వద్ద జరిగిన బోలేరా ప్రమాదం లో మోపూరి పవన్ (18 సంవత్సరాలు) మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు గమనించిప్రమాదం జరిగిన వెంటనే పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి తీసుకు రావడం జరిగింది. అప్పటికే పవన్ అనే వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.స్థానికుల వివరాల ప్రకారం డ్రైవర్ వెంకటరమణ మరియు మోపూరి పవన్ ఇద్దరు కలిసి బొలెరో వాహనంలో అరటికాయలోడు తీసుకొని కోలార్ కి తీసుకొని వెళ్లారు. అక్కడ అన్లోడ్ అయిపోయిన తర్వాత తిరిగి అంబకపల్లికి వస్తుండగా అంబకపల్లి సబ్ స్టేషన్ దగ్గర బొలెరో వాహనం యాక్సిడెంట్ జరిగింది. డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడిపి పోలికి గుద్ది యాక్సిడెంట్ జరిగినది. ఈ ప్రమాదంలో పవన్ అనే అబ్బాయి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ప్రమాద విషయాలపై విచారణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# పారదర్శక ఓటరు జాబితా తయారీకి సహకరించండి

## - స్థానిక నేతలతో బిఎల్ఓ సమావేశం



పులివెందుల కదిలించే వార్త జూన్ 2

పారదర్శక ఓటర్ జాబితా తయారీకి ప్రజలు సహకరించాలని బూత్ లెవల్ అధికారి పేర్కొన్నారు. మంగళవారం యర్రగుడిపల్లి స్కూల్ నందు బిఎల్ఓ లు ఎర్రగుడి పల్లె నాయకులు మరియు ప్రజలతో కొత్త ఓటర్లు, ఫోటో మార్పు, ఓటర్ యొక్క వార్డు మార్పులు, చనిపోయినవారి ఓట్లు తొలగింపు గురించి చేర్చించడం జరిగింది ఈరోజు సమావేశంలొ ప్రతి ఇంట్లో కలర్ ఫోటోలు తీయించుకోమన్నారు ఇలా చేయడం వలన ప్రతి కుటుంబం పైన 500 రూపాయలు నుండి 1000 రూపాయలు భారం పడటం జరుగుతుంది ఈభారన్ని ప్రభుత్వం మే భరించాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో యర్రగుడిపల్లి నాయకులు కోళ్లభాస్కర్, పురుషోత్తం కృష్ణమూర్తి, సుమిత్ర, సుధాకర్, ప్రకాశం అజ్జరయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల నాయకత్వంలో పనిచేయడం గర్వకరణం


## - దాదా గాంధీ ని కలిసిన ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త జూన్ 2

దాదా గాంధీ ని అనంతపురం లో కలిసిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి , వల్లి .గాంధీ ధ్రువ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతు రాష్ట్ర రాజకీయంలో ముస్లిం, క్రిస్టియన్ ప్రధాన్యత ఉంది,ముంధు విల్లశీధరు కాంగ్రెస్ వైపు ఉన్నారు.కాని రాజశేఖర్ రెడ్డి మరణం తరువాత జగన్ రెడ్డి వైపు వెల్లారు,మల్లి రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిల రెడ్డి ఏపీసీసీ అధ్యక్షులు గా నియ మితులు కావడం తో మల్లి రాజశేఖర్ రెడ్డి అభిమానులు ,ముస్లిం,క్రిస్టియన్ ఓట్లు మల్లి కాంగ్రెస్ వైపు తిరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయ్,కావున పులివెందుల నియోజకవర్గం లో ముస్లిం, క్రైస్తవ నాయకులను గుర్తుంచి కాంగ్రెస్ పార్టీ చెసిన అబివృద్ది గుర్చి వివరించి,వారిని పార్టిలోకి చెర్పించాలని,షర్మిలమ్మ నాయకత్వంలో మనం పనిచేయడం చాలా గర్వకరణం,షర్మిలమ్మ నాయకత్వం లో మనమంధరం గోప్ప నాయకులు గా తయారు అవతామణి అన్నారు.

# ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ నూతన డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం విజయ్ ప్రకాష్



వేంపల్లె కదిలించే వార్త జూన్ 02

ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్ కు నూతన డైరెక్టర్ గా ఐఐటి ఢిల్లీ లో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న జి .విజయ్ ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. తదనంతరం క్యాంపస్ లోని వివిధ విభాగపు అధిపతులు లతో సమావేశమై చర్చించారు. క్యాంపస్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి డాక్టర్ పి.రవికుమార్, డాక్టర్ కొండారెడ్డి డాక్టర్ రత్న కుమారి అసోసియేట్ డిన్స్ , ఎస్టాబ్లిష్మెంట్ కోఆర్డినేటర్లు మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నవారు.

# గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఆశ డే.



వేంపల్లె కదిలించే వార్త జూన్ 02

తాళ్లపల్లి నందు వైద్యధికారి సీ . పృథ్వి కుమార్ రెడ్డి ఆధ్వరంలో ఆశ డే కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమున కు కడప వైద్య ఆరోగ్యశాఖదికారి ఆఫీస్ నుండి డి ఈ ఈ ఓ సీ రమణమ్మ హాజరైనారు అని అన్నారు. రవణమ్మ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలకు, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థకు మధ్య వారధులుగా పనిచేసే ఆశా (అశ – అక్రిడిటెడ్ సోషల్ హెల్త్ ఆక్టివిస్ట్ ) కార్యకర్తల కోసం ప్రతి నెలా క్రమం తప్పకుండా నిర్వహించే సమీక్షా సమావేశాన్ని 'ఆశా డే' అంటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్ ) పరిధిలో ఈ సమావేశాలు జరుగుతాయి.ఆశా డే ముఖ్య ఉద్దేశాలు ఆశా కార్యకర్తలు తమ పరిధిలో చేసిన వైద్య సేవలు, గర్భిణుల సంరక్షణ, మరియు పిల్లల వ్యాధి నిరోధక టీకాల ప్రగతిని సమీక్షిస్తారు.సమస్యల పరిష్కారం రోజువారీ విధులు నిర్వర్తించడంలో ఎదురవుతున్న ఇబ్బందులు, మందుల కొరత తదితర సమస్యలపై వైద్యాధికారులతో చర్చిస్తారు అని తెలిపారు. అలాగే ఆరోగ్య శిక్షణ సీజనల్ వ్యాధులు, మాతా-శిశు మరణాల నియంత్రణ, మరియు కొత్త ఆరోగ్య పథకాలపై సిబ్బందికి అవగాహన కల్పిస్తారు. ఆశాలు అందరూ (0-5) సంవత్సరముల పిల్లలో వచ్చే విరోచనాలు నివారణ గురించి, పిల్లల తల్లులు తీసుకోవలసిన జాగర్తల గురించి, ఓ ఆర్ ఎస్ ఎస్ ప్యాకిట్, జింక్ టాబ్లెట్ వాడే విధానము, మరియు ప్రాముఖ్యత,మోతదు గురించి, వివరంగా తెలియజెప్పడం జరిగింది. అంతేకాకుండా చేతులు శుభ్రత గురించి, సురక్షితమైన నీరు వినియోగం, జబ్బుబారిన పడిన పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి క్లుప్తంగా వివరించినారు. ఈ కార్యక్రమంలో ఆశాలు, సూపరవైజర్లు, పాల్గొనడం జరిగింది.

# చెత్త దిబ్బను తొలగించకుండా నిర్లక్ష్యం వహించిన మేస్త్రీ

## - మాజీ దేవస్థానం చైర్మన్ ఎద్దులకొండ్రాయుడు



వేంపల్లె కదిలించే వార్త జూన్ 02

వేంపల్లెలోని ముత్తరాసు వీధిలో ఉన్న చెత్త దిబ్బను తొలగించాలని రెండు నెలలు నుండి పారిశుద్ధ్య మేస్త్రీని వేడుకొంటున్న చెత్తను ఎత్తకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు దేవస్థానం ఛైర్మన్ మాజీ ఛైర్మన్ ఎద్దులకొండ్రాయుడు వాపోయారు. వేంపల్లెలోని ముత్తరాసు వీధిలో ఉన్న శ్రీ కృష్ణుని ఆలయం ప్రాంతంలో రెండు నెలలుగా చెత్త పేరుకు పోయిందని తెలిపారు. చెత్తను తొలగించాలని ఎన్నో సార్లు పారిశుద్ధ్య మేస్త్రీనైనా మల్లికార్జునను కోరిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్తను తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన చెత్తకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దట్టమైన పొగతో కూడిన దుర్వాసన చుట్టూ పక్కల ఇళ్లల్లోకి వెళ్లడం జరిగిందని తెలిపారు. అలాగే ఇంట్లో కూడ పొగతో నిండి పోయి నల్లగా మారిందని తెలిపారు. ముత్తరాసు వీధి అంతా దుర్వాసన వెదజల్లుతున్నట్లు చెప్పారు. చెత్త ఎత్తకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మేస్త్రీపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను కోరారు. అలాగే ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు చెత్తను తొలగించాలని కోరారు.

# అలిపిరి ప్రాంతంలో భక్తుల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం దృష్ట్యా తాత్కాలిక దుకాణాల తొలగింపు

## - అలిపిరి వద్ద దుకాణాలు కోల్పోయిన వారికి న్యాయం చేస్తాం జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త జూన్ 2 తిరుపతిలో అలిపిరి ప్రాంతంలో తాత్కాలిక దుకాణాల తొలగింపుతో ఉపాధి కోల్పోయిన దుకాణదారులు మంగళవారం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్‌ను కలిసి తమ సమస్యలను వివరించి, న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచం నలుమూలల నుండి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తుంటారని, తిరుమలకు ప్రధాన ముఖద్వారమైన అలిపిరి ప్రాంతంలో భక్తుల రద్దీ ఎల్లప్పుడూ అధికంగా ఉంటుందని తెలిపారు. అలిపిరి ప్రాంతంలో రహదారి పక్కన పెద్ద ఎత్తున తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల భక్తుల రాకపోకలకు, వాహనాల సంచారానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. అలిపిరి వద్ద కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తుల కోసం ఏర్పాటు చేసిన లగేజీ కౌంటర్ కారణంగా కూడా ఈ ప్రాంతంలో భక్తుల రద్దీ మరింత పెరుగుతోందన్నారు. అలిపిరి పరిసర ప్రాంతాలలో భారతీయ విద్యాభవన్, సైన్స్ సెంటర్, వేదిక్ యూనివర్సిటీ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఎన్‌సీసీ అకాడమీ, అరవింద్ కంటి ఆసుపత్రి, టాటా క్యాన్సర్ ఆసుపత్రి, జూపార్క్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో వాహనాల రాకపోకలు అధికంగా ఉండి ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల కారణంగా రోడ్డు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. అలిపిరి పరిసర ప్రాంతాలు అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉండటంతో వన్యప్రాణుల సంచారం పెరిగిందని, ఇటీవల చిరుతపులులు ఎస్.వి. యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లోకి కూడా రావడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. భక్తులు, వాహన చోదకులు మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు, వాహన చోదకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు అటవీ శాఖ, పోలీసు శాఖ, నగరపాలక సంస్థ, రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులు సంయుక్తంగా చర్చించి తాత్కాలిక దుకాణాలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు అయితే, దుకాణాల తొలగింపుతో ఉపాధి కోల్పోయిన వారిలో అర్హులైన వారికి ప్రత్యామ్నాయ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకునేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. బాధితుల సమస్యలను సానుభూతితో పరిశీలించి సాధ్యమైనంత మేరకు న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# జిల్లా పరిషత్‌లో నకిలీ ఉద్యోగుల వ్యవహారం -- నియామక ఉత్తర్వులు జారీచేసిన అధికారులపై చర్యలు ఎప్పుడు?

## - కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య.



కడప జూన్ 2 కదిలించే వార్త

జిల్లా పరిషత్ శాఖలో పనిచేస్తున్న 15 మంది నకిలీ ఉద్యోగులను విధుల నుంచి తొలగించడం స్వాగతించదగ్గ చర్యేనని, అయితే ఇంతకాలం వారికి చెల్లించిన జీతభత్యాలను తిరిగి వసూలు చేసేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య డిమాండ్ చేశారు. కడప డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ నకిలీ నియామకాలు సాధారణ పరిపాలనా లోపం కాదని, ఇది ప్రభుత్వ వ్యవస్థలో జరిగిన తీవ్రమైన అవినీతి, అధికార దుర్వినియోగానికి నిదర్శనమని విమర్శించారు. నియామక ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు, సంబంధిత శాఖాధికారులు, కార్యాలయ సిబ్బంది, క్లరికల్ స్టాఫ్ పాత్రపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏళ్ల తరబడి నకిలీ ఉద్యోగులు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు పొందుతున్నప్పటికీ, ఆ వ్యవహారం బయటపడకపోవడం పరిపాలనా వైఫల్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నియామకాలు పునరావృతం కాకుండా పారదర్శక నియామక వ్యవస్థను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున అయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో కేకేసి జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, షామీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పై తెలంగాణ నాయకులకు ఎందుకు ఇంత కక్ష సాధింపు

## - పులివెందుల నియోజకవర్గం జనసేన నాయకుడు పోతిరెడ్డి చలపతి.




వేంపల్లె కదిలించే వార్త జూన్ 02పవన్ కళ్యాణ్ పై తెలంగాణ రాష్ట్ర రాజకీయ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన సభకు అడ్డు తెలపడం శోచనీయం అని పులివెందుల నియోజకవర్గ జనసేన నాయకుడు పోతిరెడ్డి చలపతి మాట్లాడారు. జనసేన పార్టీ ఆంధ్రలో బలపడడమే కాక తెలంగాణలో కూడా జనసేన పార్టీ తరపు నాయకులు, అభిమానులు, జనసేన కార్యకర్తలు ఎంతో సంతోషంగా జూన్ రెండో తారీకు జరగబోయే జనసేన నవనిర్మాణ సభ జరుపుకోవాలని జనసైనికులు ఎదురుచూస్తున్న సందర్భం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరియు టిఆర్ఎస్ నాయకురాలు కవిత ఈ కార్యక్రమం జరగ కూడదని జరిగితే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మునగడ టిఆర్ఎస్ మునగడ కనుమరుగ వుతుందన్న ఉద్దేశంతో ఈ సభను నిర్వహించకుండా కాంగ్రెస్ పార్టీ మరియు టిఆర్ఎస్ పార్టీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడంలో తమ పార్టీ మనగడ కోల్పోతుందని పవన్ కళ్యాణ్ క్రేజ్ పెరుగుతుందని దురుద్దేశంతో ఈ సభను నిర్వహించకుండా అనుమతి ఇవ్వలేదని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ జనసేన నాయకుడు పోతిరెడ్డి చలపతి పత్రికా ముఖంగా తెలిపారు. మాట్లాడుతున్న పోతిరెడ్డి చలపతి.

# కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత - ఇచ్చింది గోరంత.

**- కె -కె లైన్ లేని విశాఖ రైల్వే జోన్ తల లేని మొండెం తో సమానం.**

**- ముఖ్యమంత్రి గారూ! కొత్త పింఛన్లు ఎప్పుడు**

**- సీఎం గారూ! బిసి, ఎస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఎప్పుడు?**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త జూన్ 02

రాష్ట్ర విభజన జరిగి సరిగ్గా జూన్ రెండవ తేదీకి 12 సంవత్సరాలు అయింది. రాష్ట్ర విభజన సందర్భంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం విభజిత ఆంధ్రప్రదేశ్ కు అనేక వరాలు ప్రకటించింది. కానీ ఈ 12 సంవత్సరాలలో కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వాల్సింది కొండంత కాగా ఇచ్చింది గోరంత మాత్రమే అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మంగళవారం వేంపల్లె లో మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ఐదు సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ప్రకటించింది. రాయలసీమకు,ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలని విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొనబడింది. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో సమీకృత ఉక్కు కర్మాగారం నిర్మించాలి. దుగరాజపట్నం వద్ద కొత్త మేజర్ ఓడరేవు నిర్మించాలి. ఇలా అనేక వరాలు ఇవ్వడం జరిగింది . ఈ హామీలు అమలై వుంటే ఈపాటికి నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర అయి ఉండేది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే ఇవి ఎప్పుడో అమలై ఉండేవి. బిజెపి మోసగారితనం, టిడిపి,వైకాపాల చేతకానితనంతో 12 సంవత్సరాలైనా ఇవి అమలుకు నోచుకోలేదు. డబుల్ ఇంజన్ సర్కార్ గా చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వాలు కనీసం ఇప్పుడైనా ఈ హామీలు అమలు చేయాలని తులసి రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

### విశాఖ రైల్వే జోన్ తలలేని మొండెం తో సమానం.

కొత్తవలస --కిరండోలు (కే - కే ) రైల్వే లైన్, అరకు రైల్వే స్టేషన్ లేని విశాఖ రైల్వే జోన్ తలలేని మొండెం తో సమానమని తులసి రెడ్డి అన్నారు. ఇప్పటివరకు వాల్తే ర్ రైల్వే డివిజన్లో కొత్తవలస - కిరండోల్ రైల్వే లైన్ అతి ప్రధానమైనదని, 60 శాతం ఆదాయం ఈ లైన్ ద్వారా వచ్చేదని,ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకు రైల్వే స్టేషన్ ఈ లైను పరిధిలోకి వచ్చేదని,వాల్తేర్ డివిజన్లో ఉండేదని తులసి రెడ్డి అన్నారు. విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్ పేరుతో వాల్తేర్ రైల్వే డివిజన్ ను విడగొట్టి కొత్తవలస - కిరణ్ డోల్ రైల్వే లైనును విశాఖ డివిజన్ కు కాకుండా రాయగడ్ డివిజన్ కు మార్చడం జరిగింది . దీనితోపాటు ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకు రైల్వే స్టేషన్ తో సహా ఆంధ్రప్రదేశ్ లోని 12 రైల్వే స్టేషన్లు రాయగడ డివిజన్ పరిధిలోకి పోయాయి. కొండ నాలుకకు ముందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు అయింది. కూటమి నాయకులు సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదం. అరకు రైల్వే స్టేషన్ తో సహా కొత్తవలస - కిరండోల్ రైల్వే లైన్ ను విశాఖ కేంద్రంగా ఉన్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు బదలాయించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

### కొత్త సామాజిక పింఛన్లు ఎప్పుడు

టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో కొత్తగా ఒక సామాజిక పెన్షన్ గాని ఇవ్వలేదు. దాదాపు రెండు లక్షల 50 వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. జూలై 1వ తేదీ నుంచి అర్హులైన వారికి కొత్త సామాజిక పెన్షన్లు ఇవ్వాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

### 50 ఏళ్లకే పెన్షన్ ఎప్పుడు

---------------------------------------

బీసీ,ఎస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే సామాజిక పెన్షన్ ఇస్తామని టిడిపి కూటమి మేనిఫెస్టోలో, సూపర్ సిక్స్ హామీలలో చెప్పడం జరిగింది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయింది. ఇప్పటివరకు అమలు కాలేదు. జూలై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్ ఎస్ సి సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లెం విజయ్ భాస్కర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి

**- గంజాయి నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ.**

**- జిల్లా వ్యాప్తంగా "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాల నిర్వహణ.**

**- గంజాయి వినియోగదారులను గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పుకు చర్యలు.**

**- యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్న పోలీసులు.**

**- "డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా" లక్ష్యంతో నిరంతర చర్యలు**

**తిరుపతి రూరల్**




కదిలించే వార్త జూన్ 2 తిరుపతి రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్. ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు. పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని ప్రతి సబ్ డివిజన్‌లో సంబంధిత డీఎస్పీల ఆధ్వర్యంలో "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు మరియు ఇతర గుర్తించిన ప్రదేశాలలో గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. గంజాయి పరీక్షల్లో పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులకు కేవలం చట్టపరమైన చర్యలకే పరిమితం కాకుండా, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ వారిని సన్మార్గంలోకి తీసుకురావడానికి పోలీసులు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నేడు శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పరిధిలో, డీఎస్పీ పర్యవేక్షణలో, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కజారియా ఫ్యాక్టరీ మరియు వి-ఫార్మ్ పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సమక్షంలో కార్మికులకు పరీక్షలు నిర్వహించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు మరియు తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., విజ్ఞప్తి చేశారు. "మత్తుకు దూరంగా ఉండండి -- భవిష్యత్తును కాపాడుకోండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజ శాంతి భద్రతలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలి. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు 1972 (ఈగల్) లేదా 112 పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే 'డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా' లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలమని తెలిపారు

# శ్రీకాళహస్తిలో దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు.





శ్రీ కాళహస్తి కదిలించే వార్త జూన్ 2

శ్రీకాళహస్తి క్షేత్రంలో గురు గ్రహ మార్పు సందర్భాన్ని పురస్కరించుకుని గురు దక్షిణామూర్తి స్వామి వారికి విశేష పూజలు, హోమాలు నిర్వహించడం అత్యంత ప్రాముఖ్యమైన ఘట్టం. నవగ్రహాలలో ఒకరైన గురు భగవానుడు ఒక రాశి నుండి మరొక రాశిలోకి ప్రవేశించేటప్పుడు ఈ ఆలయంలో శ్రీకాళహస్తిలో దక్షిణామూర్తి సాధారణంగా అన్ని ఆలయాలలో దక్షిణామూర్తి స్వామి వారి విగ్రహం చాలా పెద్దదిగా, ఒక ప్రత్యేక ఆలయం వలె భక్తులకు దర్శనమిస్తుంది. ఇక్కడ స్వామి వారు జ్ఞానాన్ని ప్రసాదించే గురువుగా పూజలందుకుంటారు. అందువల్ల గురు దోషాలు ఉన్నవారు, జాతకంలో గురు బలం పెరగాలనుకునే వారు ఇక్కడికి వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. గురు సంక్రమణం (మిథునం నుండి కర్కాటకం)గురు గ్రహం ఒక రాశి నుండి మరొక రాశిలోకి మారే క్రమంలో, జాతక చక్రం ప్రకారం కొన్ని రాశుల వారికి అనుకూల ఫలితాలు, మరికొన్ని రాశుల వారికి మిశ్రమ ఫలితాలు ఉంటాయి. విశేష హోమాలు గురుడు మారే పుణ్యకాలంలో ఆలయ ప్రాంగణంలో వేద పండితుల ఆధ్వర్యంలో లక్షార్చనలు, నవగ్రహ శాంతి హోమాలు, గురు శాంతి హోమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. అభిషేకాలు స్వామి వారికి పాలు, పెరుగు, తేనె, చందనం, మరియు వివిధ రకాల పండ్ల రసాలతో విశేష అభిషేకాలు జరిపి, పసుపు రంగు వస్త్రాలు, శనగలతో చేసిన మాలలతో అలంకరిస్తారు. భక్తులు చేయవలసిన పరిహారాలుగురు మార్పు వల్ల ఇబ్బందులు పడే రాశుల వారు ముఖ్యంగా జన్మ గురువు లేదా అశుభ స్థానాల్లో గురు సంచారం ఉన్నవారు పూజలు చేయడం ద్వారా శుభ ఫలితాలు పొందుతారు. గురు దక్షిణామూర్తి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, హారతులు ధూప దీప నైవేద్యాలతో వైభవంగా పూజా కార్యక్రమం. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కరుణాకర్ గురుకుల్ ఆధ్వర్యంలో నిర్వహణ. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు, పుర ప్రజలు మంగళవారం సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం శ్రీకాళహస్తీ దేవస్థానం ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహణ భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరణ. పాల్గొన్నారు

# కాలువల్లో ఎప్పటికప్పుడు సిల్ట్ తొలగించండి.

**- కమిషనర్ ఎఫ్.ఏ.సి. శారదా దేవి.**

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త జూన్ 2

తిరుపతినగరంలోని మురుగునీటి కాలువల్లో ఏర్పడ్డ సిల్ట్ (చెత్త) ను ఎప్పటికప్పుడు తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎఫ్.ఏ.సి. శారదా దేవి అధికారులకు సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని ఎర్ర మిట్ట, పల్లి వీధి, వేశాలమ్మ గుడి దగ్గర, టౌన్ క్లబ్ కూడలి వద్ద జరుగుతున్న కాలువల్లో చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని పెద్ద పెద్ద డ్రైన్లలో పేరుకు పోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయాలని తెలిపారు. రుతుపవనాల వల్ల రానున్న వర్షాలతో నీరు సజావుగా వెళ్లేలా తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. కాలువల్లో చెత్త వేయవద్దని ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతో స్వచ్ఛ తిరుపతి సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎర్రమిట్టలో ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు బోర్ వేసేందుకు పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, మాజీ కార్పొరేటర్ నరసింహ ఆచారి, ఏసిపి మూర్తి, డిఈ లు రమణ, లలిత, డీఎఫ్ఓ శ్రీనివాసరావు, శానిటేషన్ సూపర్వైజర్ లు చెంచయ్య, సుమతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# డీఎస్సీపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం దుర్మార్గం

**- ఆర్ ఎస్ యూ జాతీయ అధ్యక్షుడు వి. రవిశంకర్ రెడ్డి**




**కడప/తిరుపతి, జూన్ 2 కదిలించే వార్త**
డీఎస్సీ నోటిఫికేషన్ కు సంబంధించి గత కొద్ది రోజులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ నాయకులు మరియు సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం నిర్వహించడం దుర్మార్గం అని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు వి. రవిశంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం తిరుపతి నగరంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన సందర్భంగా ఆ సంఘం జాతీయ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ, నిరుద్యోగ యువత జీవితాలకు సంబంధించిన డీఎస్సీ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి స్వార్ధ రాజకీయాల కోసం డీఎస్సీ పై తప్పుడు ప్రచారం చేయించడం సరైన పద్ధతి కాదన్నారు. ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల్లో అయోమయం, అనుమానాలు సృష్టించే విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహరించడం విచారకరమని పేర్కొన్నారు. 2019 నుంచి 24 వరకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నదని డీఎస్సీ పెడతారని లక్షల మంది డిఎస్సీ అభ్యర్థులు ఎదురు చూశారు. కానీ పరీక్ష పెట్టిన పరిస్థితి లేదు కానీ కుటమీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 డీఎస్సీ పరీక్షను సమర్థవంతంగా పారదర్శకంగా ఎక్కడ ఇటువంటి లోపం లేకుండా 16400 మందికి . అలాగే 2022 పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇచ్చి మీరు వదిలేస్తే కూటమి ప్రభుత్వం పోస్టులు భర్తీ చేశారని అలాగే గ్రూప్ టూ కూడా మీరు నోటిఫికేషన్ ఇచ్చి వదిలేస్తే కుటమి ప్రభుత్వం భర్తీ చేసిందని చూసి ఓర్చుకోలేక రాజకీయం స్వార్థం కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి విద్యారంగంపై విషం చిమ్ముతూ మరోపక్క నిరుద్యోగుల జీవితాలను గందరగోళానికి గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని పద్ధతి మార్చుకోకపోతే 2029లో నిరుద్యోగులు ,యువత మరోసారి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురాం రెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాంత్ ,సూర్య ,నూకరాజు, నరేష్ కుమార్, అవినాష్ ,కిరణ్ స్థానిక నాయకత్వం పాల్గొనారు.

# ఆశాలకు కనీస వేతనాలు

**- అన్ని రకాల సెలవులు**
**- కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి.**
**- గుంటి వేణుగోపాల్ డిమాండ్.**



**కడప జూన్ 2 కదిలించే వార్త**
ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు ఇవ్వాలని జాతీయ సెలవులు, పండగ సెలవులు, వేతనంతో కూడిన మెడికల్ సెలవులు, క్యాజువల్ సెలవులు ఇవ్వాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కడప జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఏపీ ఆశా వర్కర్ యూనియన్ కడప జిల్లా సమితి పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలోను,అర్బన్ హెల్త్ సెంటర్స్ లోని మెడికల్ ఆఫీసర్స్ కి వినతి పత్రాలు ఇవ్వాలని ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్,నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పిచ్చినేని సుబ్బరాయుడు, ఆశా యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు ఏ. లక్ష్మీనరసమ్మ, బి. శాంతమ్మ అర్బన్ హెల్త్ సెంటర్ అక్కాయపల్లి డాక్టర్ జహీర్, భగత్ సింగ్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కి వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు.



అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలతో పాటు అన్ని రకాల సెలవులు, మట్టి ఖర్చులకు15వేలు, శిక్షణ పొందిన ఏఎన్ఎం జిఎన్ఎంల పర్మినెంట్ పోస్టులు ఆశాలతోభర్తీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సర్వీసులో మరణించిన ఆశా కార్యకర్తలకు ఒక్క లక్ష 50 వేల రూపాయలు గ్రాడ్యుటీ మొత్తం చెల్లించాలని, మరణించిన ఆశా కుటుంబంలో ఒకరికి ఆశా ఉద్యోగం ఇవ్వాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశాల పోస్టులు భర్తీ చేయాలని విద్యా సంవత్సరం ప్రారంభం లోనే తల్లికి వందనం ఆశాలకు వర్తింపజేస్తూ జీవో జారీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, నెలవారీగా గర్భవతుల సమీకరణ టార్గెట్, ఫేస్ రికగ్నిషన్ ఉపసంహరించుకోవాలనిఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఆశాలకు సంబంధం లేని ఎన్సీడీసీడీ సర్వే, గళ్ళ సేకరణ, క్లినిక్ లలో పగలు రాత్రి పూట డ్యూటీలు క్లినిక్లు శుభ్రపరచటం బాత్రూంలు కడగటం సంబంధం లేని పనులు చేయించరాదని డిమాండ్ చేశారు. జూన్ 12 నుండి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వితంతు పెన్షన్ ఆశాలలోని వితంతువులకు వర్తింపజేస్తూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం ఆశాల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాణి ,వెంకట కుమారి, శివ రంగమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం.

**- కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి.**



**కడప కదిలించే వార్త జూన్ 02**
రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన ఉద్యమాలు, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై నిర్వహించిన వైఎస్సార్సీపీ కోర్ కమిటీ సమావేశాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి పాల్గొని పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు.సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను పెంపొందించడం, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ శ్రేణులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా డి.వి. శశికాంత్ రెడ్డి



మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ ప్రజల ఆశయాలతో ఏర్పడిన పార్టీ అని, ప్రజా సంక్షేమమే పార్టీ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండి వారి తరఫున పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో రైతులు, కూలీలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.పార్టీ అధినేత ఆలోచనలకు అనుగుణంగా ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలకు చేరువ కావాలని, పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.అదేవిధంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విధంగా పార్టీ తరఫున ఉద్యమాలు, నిరసనలు చేపట్టే అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు నిర్ణయించారు.ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ బలోపేతానికి సంబంధించిన తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించారు.

# భక్తుల ఆరోగ్య భద్రతే టీటీడీ ప్రధాన లక్ష్యం

**- టీటీడీ అదనపు ఈవో**

**తిరుమల కదిలించే వార్త 2 జూన్** తిరుమలలో భక్తుల ఆరోగ్యం, ఆహార భద్రతకు టీటీడీ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని ఎస్వీ మ్యూజియం ఆడిటోరియంలో మంగళవారం, టీటీడీ ఆరోగ్య శాఖ, ఖీూూాూ×, నెస్లే ఇండియా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆహార భద్రత, పరిశుభ్రతలపై మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ తిరుమలకు ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు విచ్చేస్తున్న నేపథ్యంలో వారికి నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడం టీటీడీ బాధ్యత అని అన్నారు. ఆహార తయారీ, నిల్వ, పంపిణీ ప్రక్రియల్లో పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఇప్పటికే తిరుమలలో ఆహార భద్రత, పరిశుభ్రతపై పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించినప్పటికీ, వాటిని నిరంతరం కొనసాగించేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో అవసరమని చెప్పారు. టీటీడీ అన్నప్రసాదంలో నాణ్యమైన ఆహార ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తోందన్నారు. అదే రీతిలో తిరుమల లోని వివిధ హోటల్స్ కూడా ఉన్నత ఆహార ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. తిరుమలలో ప్రస్తుతం సుమారు 325 దుకాణాల్లో ఆహార విక్రయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, వాటిలో దాదాపు 1,300 మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. సంస్థల యజమానులు తమ సిబ్బందికి పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.నెస్లే ఇండియా సంస్థ ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వారికి గ్లోవ్స్, ఆప్రాన్, సబ్బులు, టోపీలు తదితర వస్తువులు ఉండే కిట్లను ఉచితంగా అందజేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ఆహార విక్రయ కేంద్రాల్లో మరింత పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ శిక్షణలో ఆహార భద్రతా ప్రమాణాలు,



చట్టబద్ధ నిబంధనలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించి ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన తిరుమలలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడం, భక్తులకు సురక్షితమైన ఆహారం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అదనపు ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధారాణి, క్వాలిటీ మేనేజర్ శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, FSSAI ప్రతినిధులు, నెస్లే ఇండియా మేనేజర్ వసీమ్ అహ్మద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా త్యాగరాజ స్వామి ఆలయ వార్షికోత్సవం.



వేంపల్లె కదిలించే వార్త జూన్ 02వేంపల్లె పట్టణంలో వెలిసిన శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి ఆలయంలో మంగళవారం ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వేంపల్లె మండల నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించామని వేంపల్లె మండల నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు వెంకటరత్నం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం త్యాగరాజ మూల మూర్తికి పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయీ బ్రహ్మణ సంఘానికి చెందిన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు గండికోట వెంకటశివ మాట్లాడుతూ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా సాయంత్రం వేంపల్లె పట్టణ పురవీధుల్లో తాలమేళాల, బాణసంచాల నడుమ అంగరంగ వైభవంగా శ్రీ త్యాగరాజ స్వామి చిత్రపటాన్ని గ్రామోత్సవం నిర్వహించామని తెలిపారు. గ్రామోత్సవంలో ఏర్పాటు చేసిన వేషధారణలు ప్రజలను అక్షట్టుకున్నాయి.పలువురు ప్రముఖులు శ్రీ త్యాగరాజ స్వామిని దర్శించుకున్నారని తెలిపారు. వారిని దుశ్శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల నాయీ బ్రహ్మణ సేవా సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# జనసేన తెలంగాణ నవనిర్మాణ సంకల్ప సభకు అనుమతి నిరాకరణ.

**- సభ రద్దుపై దాసరి రవిశంకర్ తీవ్ర విమర్శలు**



వేంపల్లె కదిలించే వార్త జూన్ 02 హైదరాబాద్‌లో జరగాల్సిన జనసేన పార్టీ తెలంగాణ నవనిర్మాణ సంకల్ప సభకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో సభ రద్దయినట్లు పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సాయంత్రం 4:30 గంటలకు జూబ్లీహిల్స్‌లో మీడియా సమావేశం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ, తెలంగాణలో జనసేన పార్టీ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందనే భయంతోనే సభకు అనుమతి నిరాకరించారని, ఇది ప్రజాస్వామ్యంలో భావప్రకటన స్వేచ్ఛను హరించే చర్య అని పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. అలాగే పవన్ కళ్యాణ్ తెలంగాణలో పార్టీ భవిష్యత్ కార్యాచరణతో పాటు ప్రభుత్వ వైఖరిపై కీలక వ్యాఖ్యలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చెన్నకృష్ణ రెడ్డి, లక్ష్మీ నారాయణ, శ్రీనివాసులు, కృష్ణయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగరాజ స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తులసి రెడ్డి.




వేంపల్లె కదిలించే వార్త జూన్ 02మంగళవారం వేంపల్లె లో త్యాగరాజ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. త్యాగరాజస్వామి చిత్రపటాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో వేంపల్లి పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ త్యాగరాజస్వామి సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని చక్రవర్తి అని, ఆయన శ్రీరామ భక్తాగ్రేసరుడని,తెలుగు భాషోద్ధారకుడు అని కీర్తించారు. అటువంటి త్యాగరాజస్వామికి వేంపల్లి కు చెందిన నాయీ బ్రాహ్మణులు, కళాకారులు త్యాగరాజ స్వామి ఆలయాన్ని నిర్మించి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

# పీఎఫ్ వడ్డీ జమ చేయడం ఆలస్యమైతే నష్టం జరుగుతుందా..? అసలు విషయం ఇదే..

ఈపీఎఫ్‌వో వడ్డీ ఖాతాల్లో ఎప్పుడు జమ అవుతుందోనని కోట్లాది మంది ఖాతాదారులు ఎదురుచూస్తున్నారు. నెలలు గడుస్తున్నా ఇంకా అకౌంట్లలో జమ కాలేదు. అయితే వడ్డీ జమ చేయడంలో ఆలస్యం కావడం వల్ల ఆర్థికంగా నష్టం జరుగుతుందేమోనని చాలామంది భావిస్తున్నారు. కానీ ఏం జరుగుతుందంటే..ఈపీఎఫ్ బ్యాలెన్స్‌పై కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఆర్థిక సంవత్సరంలో వడ్డీని అందిస్తోంది. ఆర్థిక సంవత్సరం చివరిలో వడ్డీని నిర్ణయిస్తుంది. గత ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటును 8.25 శాతం వద్ద స్థిరంగా ఉంచింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఇప్పటికే వడ్డీని ఫిక్స్ చేసి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖకు పంపించింది. 8.25 శాతంగా వార్షిక వడ్డీని ఈపీఎఫ్‌వో సిఫార్సు చేసినట్లు మార్చి 2న కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. అయితే ఈపీఎఫ్‌వో వడ్డీని ఫిక్స్ చేసి నెలలు గడుస్తోంది. 2026-27 కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమై నెలలైనా ఇంకా వడ్డీ అనేది పీఎఫ్ ఖాతాల్లో జమ కాలేదు. దీంతో చాలామంది ఖాతాదారులు ఎప్పుడు పడతాయా అని ఎదురుచూస్తున్నారు.ఆలస్యంగా పడితే నష్టం జరుగుతుందా..?అయితే పీఎఫ్ వడ్డీ ఆలస్యంగా జమ అయితే నష్టపోతామని చాలామంది ఉద్యోగులు భావిస్తున్నారు. కానీ జాప్యం కావడం వల్ల ఎలాంటి నష్టం జరగదు. ఖాతాలో జమ అయ్యే నెలవారీ బ్యాలెన్స్ ఆధారంగా వడ్డీని లెక్కిస్తారు. ఆర్థిక సంవత్సరం చివరిలో వాటిని జత చేస్తారు. దీంతో వడ్డీ ఆలస్యంగా జమ అయినా ఎలాంటి నష్టం జరగదు. అయితే గత ఏడాది జూన్, జులైలో వడ్డీని ప్రభుత్వం జమ చేసింది. దీంతో ఈ సారి కూడా అదే సమయానికి అందుకునే అవకాశముంది. గతంలో సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో వీటిని జమ చేసేవారు. కానీ ఇటీవల గత కొన్నేళ్లుగా ముందుగానే జమ చేస్తూ వస్తోన్నారు.

# కమల్ అమృత్ వాణి-154



సహకారబలం నిత్యం దుర్లభాన్యపి సాధయేత్ ।
ఐక్యభావసమాయుక్తాః శైలానపి చలయంతి హి ॥
తాత్పర్యం.

ఐక్యతలో అపారమైన శక్తి ఉంటుంది.ఒంటరిగా సాధ్యం కానివి కలిసి సాధించవచ్చు.


సహకారం విజయాన్ని వేగవంతం చేస్తుంది.పరస్పర గౌరవం బృందాన్ని బలపరుస్తుంది.అందరి ప్రతిభ కలిసినప్పుడు గొప్ప ఫలితాలు వస్తాయి.ఐక్యత సమాజానికి బలం.సహకారం సౌహార్దాన్ని పెంచుతుంది.కలిసికట్టుగా నడవడం అభివృద్ధి మార్గం.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# టీటీడీ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు పటిష్ట చర్యలు

**- 33 విద్యాసంస్థల్లో అడ్మిషన్లకు సమగ్ర ఏర్పాట్లు**

**- మెరిట్, పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రవేశాల నిర్వహణ జేఈవో వైద్యం, విద్య డాక్టర్ ఎ.శరత్**



తిరుపతి కదిలించే వార్త 2 జూన్

తిరుపతిలో విద్యా కార్యాలయంలో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే సంకల్పంతో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 33 విద్యాసంస్థల్లో 2026--27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని టీటీడీ జేఈవో (వైద్యం, విద్య) డాక్టర్ ఎ.శరత్ అధికారులను ఆదేశించారు.మంగళవారం అలిపిరిలోని ఎస్వీబీసీ కార్యాలయం నుండి టీటీడీ డీఈవో శ్రీ వెంకటసునీల్‌తో కలిసి కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

## విద్యా వికాసమే సమాజ వికాసానికి పునాది

ఈ సందర్భంగా జేఈవో డాక్టర్ ఎ.శరత్ మాట్లాడుతూ, ఆలయాల నిర్వహణతో పాటు విద్యా రంగానికీ సమాన ప్రాధాన్యతనిస్తూ టీటీడీ ఏడు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తోందన్నారు. తిరుపతితో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలను విజయవంతంగా నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతోందని పేర్కొన్నారు. విద్య ద్వారా యువతలో ఉపాధి అవకాశాలతో పాటు సామాజిక బాధ్యత, నైతిక విలువలు, ఉత్తమ వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతాయని వివరించారు.

## విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం

టీటీడీ విద్యాసంస్థల్లో ప్రవేశాల ప్రక్రియను మెరిట్, పారదర్శకత, జవాబుదారీతనం అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని జేఈవో తెలిపారు.

## ప్రతి విద్యాసంస్థలో అడ్మిషన్ కమిటీ -- హెల్ప్‌డెస్క్‌లు

అడ్మిషన్ల నిర్వహణ కోసం ప్రతి విద్యాసంస్థలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తిగా మెరిట్ ఆధారంగా, పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు.

## ఆన్‌లైన్ ఫీజులు -- స్పాట్ అడ్మిషన్లకు ప్రాధాన్యం

కోర్సుల వారీగా సీట్ల లభ్యత, ఖాళీల భర్తీ, స్పాట్ అడ్మిషన్ల నిర్వహణ వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. అడ్మిషన్ ఫీజులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే స్వీకరించాలని, విద్యార్థుల సౌకర్యార్థం అవసరమైన సూచిక బోర్డులు, సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## ప్రత్యేక విద్యాసంస్థలకు విస్తృత ప్రచారం

శ్రీ వేంకటేశ్వర శిల్పకళాశాల, బాలమందిరం, బధిరుల పాఠశాల తదితర ప్రత్యేక విద్యాసంస్థల అడ్మిషన్లకు సంబంధించిన సమాచారాన్ని ప్రకటనలు, ఫ్లెక్సీలు, డిజిటల్ మరియు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో టీటీడీ డీఈవో వెంకటసునీల్ పాల్గొనగా, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# కేంద్రం షాకింగ్ డెసిషన్.. ఈ వాహనాలకు కూడా టోల్ చెల్లించాల్సిందే..! కొత్త రూల్స్..

**-కేంద్ర ప్రభుత్వం టోల్ వ్యవస్థలో మరో మార్పుకు నాంది పలికేందుకు సిద్ధమవుతోంది. అదేంటంటే..**

**-ప్రస్తుతం కొన్ని వాహనాలకు టోల్ చెల్లింపుల్లో మినహాయింపులు ఉన్నాయి. ప్రభుత్వ అధికారులు, పారామిలిటరీ లాంటి విభాగాల్లో పనిచేసేవారి వాహనాలకు టోల్ మినహాయింపులు ఉన్నాయి. రానున్న రోజుల్లో వీరికి తొలగించనున్నారు.**

టోల్ చెల్లింపు వ్యవస్థలో కీలక సంస్కరణలకు గత కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. టోల్ వ్యవస్థలో పారదర్శకత తెచ్చేందుకు అనేక మార్పులు చేస్తోంది. ఈ క్రమంలో కేంద్రం మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం కొంతమంది వీఐపీలు, వీవీఐపీలకు టోల్ చెల్లింపుల్లో మినహాయింపులు ఇస్తోన్న విషయం తెలిసిందే. వీటి సంఖ్యను తగ్గించాలని కేంద్రం చూస్తోంది. ప్రస్తుతం ఇది ప్రతిపాదనల దశలో ఉండగా.. ప్రభుత్వం వివిధ భాగస్వాముల అభిప్రాయాలను సేకరిస్తోంది. అనంతరం తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. భవిష్యత్తులో దీని గురించి అధికారిక ప్రకటన రావొచ్చని తెలుస్తోంది.

## ప్రస్తుతం ఈ వాహనాలకు టోల్ లేదు

ప్రస్తుతం 25 పదవుల్లో ఉన్న వ్యక్తులకు చెందిన వాహనాలకు టోల్ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. అలాగే రక్షణ దళాలు, పారామిలిటరీ దళాలు, అగ్నిమాపక విభాగాలు, అంబులెన్సులు, రహదారి తనిఖీ బృందాలు, శవపేటిక వాహనాలు వంటి అనేక సేవలకు కూడా మినహాయింపు అమల్లో ఉంది. ఇటువంటి వెహికల్స్‌కు మినహాయింపు పొందిన ఫాస్టాగ్ జారీ చేస్తారు. ఈ ఫాస్టాగ్ తప్పనిసరిగా వెహికల్‌కు ఉంచుకోవాల్సి ఉంటుంది. అప్పుడే టోల్ ఛార్జీల నుంచి మినహాయింపు లభిస్తుంది. చెల్లుబాటు అయ్యే ఫాస్టాగ్ ఉంచుకోవాలి.

## మార్పులు ఎందుకు..?

దశలవారీగా టోల్ మినహాయింపులను తొలగించాలని కేంద్రం చూస్తోంది. తొలుత కొంతమంది ప్రభుత్వం అధికారులకు చెందిన వాహనాలకు తొలగించనున్నారు. దీనిపై వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతోంది. ఒకేసారి కాకుండా దశలవారీగా తొలగింపు అమలు చేయనున్నారు. టోల్ మినహాయింపు నిబంధలను ఇటీవల ఒక ఉన్నతస్థాయి కమిటీ సమీక్షించింది. అనంతరం పలు కీలక సిఫార్సులు చేసింది. మినహాయింపుల నుంచి కొంతమందిని తొలగించడంతో పాటు రుసుం నిబంధనల్లో మార్పులు చేయాలని సూచించింది. టోల్ మినహాయింపులు అధికారులకు తొలగించడం వల్ల వీఐపీ సంస్కృతిపై ప్రజల్లో అసంతృప్తి కూడా తగ్గుతుందని కేంద్రం భావిస్తోంది. నిబంధనలు అందరికీ సమానమని ప్రజలు భావించేలా చేయనుంది. దీని వల్ల సామాన్య పౌరులకు సంతృప్తి కలిగించడంతో పాటు టోల్ చెల్లింపుల్లో పారదర్శకత లభిస్తుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. కాగా ప్రభుత్వ అధికారులకు చెందిన వాహనాలకు కూడా ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకోవాలని ఇప్పటికే నిబంధన పెట్టారు. రానున్న రోజుల్లో ఇతర శాఖల అధికారులకు కూడా దీనిని వర్తింపచేయనున్నారు. కాగా టోల్ ఛార్జీ చెల్లించకుండా వెళ్లిన వాహనాలకు జరిమానా విధించనున్నారు. ముందుగా ఎలక్ట్రానిక్ పద్ధతిలో నోటీసులు జారీ చేస్తారు. గడువులోగా చెల్లించకపోతే జరిమానా విధించనున్నారు.


# ఓటరు జాబితా సవరణపై సీఎం చంద్రబాబు కీలక భేటీ

**- ఎస్ఐఆర్‌పై అవగాహన.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధుల సమావేశం**

**- సమావేశానికి హాజరైన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**







**అనంతపురం, కదిలించే వార్త, జూన్ 02 :**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ -- Special Intensive Revision) ప్రక్రియపై తెలుగుదేశం పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఎమ్మెల్యేలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సమగ్ర చర్చ జరిగింది. సహచర ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు, పార్టీ సంస్థాగతనిర్మాణ బలోపేతం, క్షేత్రస్థాయి కార్యాచరణ, ప్రజలతో మరింత సమన్వయం వంటి అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఎస్ఐఆర్ (ాజూవషెఖుశ్రీ ×త్వఅంఱజవ =వజఱంఱశీఅ) ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో స్పష్టం చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో ఉండేలా, లోపాలు లేకుండా పారదర్శకంగా సవరణ ప్రక్రియ కొనసాగేందుకు పార్టీ నాయకులు, కేడర్ క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణ అనేది ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకమైన బాధ్యత అని, ప్రజలకు సరైన సమాచారం అందించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు.

# నవచేతన స్క్రీనింగ్ కార్యక్రమంతో చిన్నారుల మానసిక ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- 0-3 సంవత్సరాల లోపు పిల్లల ప్రారంభ మెదడు అభివృద్ధికి 'నవచేతన' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్**

**- పిల్లల మానసిక వికాసానికి నవచేతన కార్యక్రమం ఎంతో దోహదం చేస్తుంది**

**- మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. గోపాల్ రెడ్డి**



**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 2 జూన్**

తిరుపతిలో కలెక్టరేట్ కార్యాలయంలో అంగన్‌వాడీ కేంద్రాలలో 0 నుండి 3 సంవత్సరాల లోపు పిల్లల ప్రారంభ మెదడు అభివృద్ధి కోసం అమలు చేస్తున్న నవచేతన కార్యక్రమాన్ని జిల్లాలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.మంగళవారం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన. అంశంపై రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. గోపాల్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..పిల్లలలో అభివృద్ధి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నవచేతన ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిర్వహించే స్క్రీనింగ్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక యాప్‌తో పాటు ఆన్‌లైన్ ట్రాకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. పిల్లల మెదడు అభివృద్ధిలో సుమారు 80 శాతం తొలి ఏడాదిలోనే, 90 నుంచి 95 శాతం వరకు రెండు సంవత్సరాల వయస్సు వచ్చేలోపే పూర్తవుతుందని పేర్కొన్నారు. ఈ దశలో అభివృద్ధి ఆలస్యం లేదా ఇతర సమస్యలను గుర్తించి జోక్యం చేసుకుంటే పిల్లల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతుందని తెలిపారు. స్క్రీనింగ్‌లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన ప్రతి చిన్నారిని జిల్లా ప్రారంభ జోక్య కేంద్రాలకు (ఱజు×జ) రిఫర్ చేసి, అవసరమైన సేవలు అందించనున్నట్లు చెప్పారు. పోషకాహారం, తల్లిదండ్రుల భాగస్వామ్యం, నిపుణుల సలహాలు వంటి చర్యల ద్వారా అనేక సమస్యలను ప్రారంభ దశలోనే అధిగమించవచ్చని వివరించారు. స్క్రీనింగ్ పరీక్షలు కేవలం ప్రాథమిక గుర్తింపుకోసమేనని, అవి నిర్ధారణ పరీక్షలు కావని అన్నారు. తల్లిదండ్రులకు విషయాన్ని సున్నితంగా, వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని అన్నారు. మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ...చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధిలో తొలి 1000 రోజులు అత్యంత కీలకమైనవని, ఈ దశలోనే ఎదుగుదల లోపాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం "నవచేతన" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ, ఐసీడీఎస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడిన అధికారులు, పిల్లల శారీరక ఎదుగుదలతో పాటు మానసిక వికాసంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే కొన్ని పైలట్ కేంద్రాల్లో నవచేతన కార్యక్రమాన్ని అమలు చేసి సానుకూల ఫలితాలు సాధించినట్లు వెల్లడించారు.మూడేళ్లలోపు అభివృద్ధి లోపాలను గుర్తించి తల్లిదండ్రులు, సంరక్షకులు, అంగన్‌వాడీ సిబ్బందికి అవగాహన కల్పించడం ద్వారా సకాలంలో జోక్యం చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. చిన్నారులు భవిష్యత్తులో విద్య, సామాజిక మరియు వృత్తి రంగాల్లో మరింత మెరుగైన అవకాశాలు పొందగలరని తెలిపారు.ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా చిన్నారుల అభివృద్ధిని పర్యవేక్షించే ఈ కార్యక్రమం రాష్ట్రంలో బాలల సంక్షేమానికి కొత్త దిశను చూపనుందని తెలిపారు.ఐసిడిఎస్ పి డి మాట్లాడుతూ.. 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో శారీరక మరియు మానసిక అభివృద్ధిని అత్యంత కచ్చితంగా అంచనా వేయడానికి ఈ నూతన ా×-సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందని పిల్లల ఎదుగుదలలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి, సత్వరమే తగిన చర్యలు తీసుకోవడానికి క్షేత్రస్థాయి అధికారులను సన్నద్ధం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు, మరియు సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి.. టీడీపీ వర్క్‌షాప్‌లో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

**- టీడీపీ కేంద్ర కార్యాలయంలో SIRపై కీలక వర్క్‌షాప్**

**- కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు పూల నాగరాజు**








**మంగళగిరి, కదిలించే వార్త, జూన్ 02 :**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియపై తెలుగుదేశం పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో కీలక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు హాజరై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి నాయకుడు, కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఓటర్ల పేర్లు తొలగింపు, డూప్లికేట్ నమోదు, అర్హులైన ఓటర్ల నమోదు వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, ప్రతి ఓటు విలువను కాపాడే బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూచనలను అనంతపురం జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తామని, ఓటరు జాబితా సవరణలో పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషిస్తాయని తెలిపారు.ా×= ప్రక్రియను ప్రజాస్వామ్య బలోపేతానికి అవకాశంగా తీసుకుని, ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో ఉండేలా టీడీపీ శ్రేణులు కృషి చేయాలని వర్క్‌షాప్‌లో పిలుపునిచ్చినట్టు పూల నాగరాజు పేర్కొన్నారు.



## శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో సంకష్ట హర చతుర్థి సందర్భంగా గణేశ పూజ కార్యక్రమం

**- ఆళ్లగడ్డ రాము M com ఆలయ ధర్మకర్త**

**- శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం**




అనంతపురం, కదిలించే వార్త, జూన్ 02 :
రేపు అనగా 03-06-2026 సాయంకాలం 6:30 గంటల నుండి శ్రీనివాస్ నగర్ శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో సంకష్ట హర చతుర్థి సందర్భంగా గణేష్ పూజ కార్యక్రమం జరుపబడును కావున భక్తాదులు ఎవరైనా ఉచితంగా పాల్గొనవచ్చు మరిన్ని వివరాలకు ఆలయ కమిటీ సభ్యులు సంప్రదించండి. పూజ అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరుగునుఆళ్లగడ్డ రాము వీ ఎశీఎ ఆలయ ధర్మకర్త శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం శ్రీనివాస్ నగర్ అనంతపూర్ ఎవశ్రీశ్రీ 9849413713

## తెలంగాణ భారత దేశ అంతర్భాగమే...

**- తెలంగాణ రాష్ట్రంలో జనసేన పోటీ చేయడం తథ్యం..**

**- తమ అధినేత పవన్ కళ్యాణ్ ను అడ్డుకోవడం ఎవరి తరం కాదు..**

**- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఐడీసీ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్**



అనంతపురం, కదిలించే వార్త, జూన్ 02 :
తెలంగాణ భారతదేశంలో అంతర్భాగమని... జనసేన పార్టీ ఆ రాష్ట్రంలో పోటీ చేయడం తధ్యమని.. తమ అధినేత పవన్ కళ్యాణ్ ను అడ్డుకోవడం ఎవరి తరం కాదని అనంతపురం జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ గా మారవచ్చు.. వారు మాత్రం మహారాష్ట్రకు వెళ్లి పోటీ చేయవచ్చు. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రియాంక గాంధీ ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ వీరికి ఆరాధ్య దైవం కావచ్చు.. కానీ తెలుగువాడైనా పవన్ కళ్యాణ్ పార్టీ మాత్రం తెలంగాణలో పోటీ చేసేందుకు వీల్లేదని సో కాల్డ్ తెలంగాణ వాదులు వాపోవడం సిగ్గుచేటు అన్నారు. 2000 మందితో హైదరాబాదులో సమావేశం నిర్వహిస్తామంటేనే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో కనిపిస్తున్న వణుకు పవన్ కళ్యాణ్ అంటే వారికి ఉన్న భయాన్ని నిరూపిస్తోందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని.. తెలుగు రాష్ట్రాల ప్రజల ఐక్యతను చాటుతూ.. తమ అధినేత పిలుపుమేరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని జనసైనికులు పనిచేస్తారని పత్తి చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

## లేపాక్షి బాలుడు కేయాన్ష్‌కు సర్వప్రజా సేవా ట్రస్టు ఆర్థిక సహాయం



లేపాక్షి, కదిలించే వార్త, జూన్ 02 :
లేపాక్షి మండలానికి చెందిన ూహీూ ుఎజూవ-2 వ్యాధితో బాధపడుతున్న చిన్నారి కేయాన్ష్ కుటుంబ సభ్యులను సర్వప్రజా సేవా ట్రస్టు ప్రతినిధులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్నారి వైద్య చికిత్స కోసం ట్రస్టు తరఫున రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, సమాజంలోని దాతలు మరియు సేవాభావం కలిగిన వ్యక్తులు కూడా ముందుకు వచ్చి సహాయం చేయాలని ట్రస్టు సభ్యులు కోరారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రజలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలు ప్రజలకూ.. 'కూటమి వెన్నుపోటు'

**- రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసింది శూన్యం**

**- ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు, భూదందాలు దౌర్జన్యాలు**

**- పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ**

**- "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ ను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించిన అనంత, నరేష్ కుమార్ రెడ్డి**

**- 'వెన్నుపోటు రెండేళ్లు' సందర్భంగా జూన్ 04వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు**




అనంతపురం, కదిలించే వార్త, జూన్ 02:గత వైయస్సార్ కాంగ్రెస్ పాలన కంటే రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామంటూ ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని వైయస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ సీపీ శ్రేణులతో కలసి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి లు "వెన్నుపోటు కు రెండేళ్లు" పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ తో పాటు ఇతర హామీలను అమలు చేయకుండా కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ రెండేళ్లు కాలయాపన చేసారని విమర్శించారు. అనంతపురం సహా రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలే కనిపిస్తున్నాయని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని విస్మరించి ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పాలనకు నిరసనగా జూన్ 04వ తేదీ నుండి 12వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియజేసారు. పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల్లో చైతన్యం నింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## అనంతపురం అభివృద్ధిపై సీఎం చంద్రబాబు తో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటీ

**- నగరంలో సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే**

**- తాజా రాజకీయ పరిణామాలపై కూడా చర్చ**

**- క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా పనిచేయాలని సూచించిన చంద్రబాబు**



**అనంతపురం, కదిలించే వార్త, జూన్ 02** :అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో భేటీ అయ్యారు. సిఐఆర్ పై సీఎం చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు తో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ప్రముఖంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వర్షాకాలం నేపథ్యంలో నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ కి సంబంధించిన విషయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం చాలా అవసరం అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీఎం చంద్రబాబు కి వివరించారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చేపడితే నగరంలో భవిష్యత్తులో పారిశుద్ధ్య సమస్యలు ఉండబోవని ఎమ్మెల్యే తెలిపారు. డంపింగ్ యార్డులో జరుగుతున్న పనులు గురించి కూడా ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. మరోవైపు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. పార్టీలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి ప్రత్యేకంగా సూచించారు.

## ఓటరు జాబితా సవరణపై సీఎం చంద్రబాబు కీలక భేటీ

**- ఎస్ఐఆర్‌పై అవగాహన.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధుల సమావేశం**

**- సమావేశానికి హాజరైన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అనంతపురం, కదిలించే వార్త, జూన్ 02 :**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ -- Special Intensive Revision) ప్రక్రియపై తెలుగుదేశం పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఎమ్మెల్యేలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సమగ్ర చర్చ జరిగింది. సహచర ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, పార్టీ సంస్థాగతనిర్మాణ బలోపేతం, క్షేత్రస్థాయి కార్యాచరణ, ప్రజలతో మరింత సమన్వయం వంటి అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఎస్ఐఆర్ (ూజూవఎఱుశ్రీ ×శవఅంఱజవ =వఱఅంఱశీఅ) ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో స్పష్టం చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో ఉండేలా, లోపాలు లేకుండా పారదర్శకంగా సవరణ ప్రక్రియ కొనసాగేందుకు పార్టీ నాయకులు, కేడర్ క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణ అనేది ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకమైన బాధ్యత అని, ప్రజలకు సరైన సమాచారం అందించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు.





## గొడవను ఆపేందుకు వెళ్లిన మహిళపై ముగ్గురి దాడి..

**- తలకు తీవ్ర గాయాలు.. ఎం ఎల్ సి నమోదు**


**- ఆయుధాలతో వీరంగం**

**- బాధితురాలి ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు రిజిస్టర్**

**- దర్యాప్తు చేపట్టిన పోలీసులు..**



**అనంతపురం, కదిలించే వార్త, జూన్ 02 :**
అనంతపురం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్నా నగర్ లో ఓ మహిళపై జరిగిన దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుడికి గాయమైన విషయం తెలుసుకునేందుకు బయటకు వెళ్లిన మహిళపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఈ నెల 21వ తేదీన రాత్రి తన చిన్న కుమారుడు 14 సంవత్సరాల బాలుడు తలకు గాయాలతో ఇంటికి రావడంతో ఏమి జరిగిందో తెలుసుకునేందుకు సంఘటన స్థలానికి వెళ్లింది. అక్కడ కొందరి మధ్య గొడవ జరుగుతుండగా పరిస్థితిని తెలుసుకునే ప్రయత్నం చేయగా అంగవైకల్యం కలిగిన షాషావలి, తన అన్న ఖాదర్, అన్నకుమారుడు జిలాన్ ను ఆమె అడ్డుకుని వాగ్వాదానికి దిగినట్లు తెలిపింది. ఈ క్రమంలో ఆ ముగ్గురు చేతిలో ఉన్న వస్తువులతో ఆమె తలపై దాడి చేయడంతో గాయాలయ్యాయని ఫిర్యాదులో పేర్కొంది. దాడిని గమనించిన స్థానికులు వెంటనే జోక్యం చేసుకుని బాధితురాలిని వారి నుంచి రక్షించినట్లు


FIRST INFORMATION REPORT



సమాచారం. అనంతరం ఆమె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందింది. ఆరోగ్యం కుదుటపడిన తర్వాత బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా, ఆమె ఫిర్యాదు ఆధారంగా అనంతపురం వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ తో పాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉంది. తనకున్న అంగవైకల్యాన్ని అడ్డుగా పెట్టుకుని, ఇతరులపై దాడులకు తెగబడుతున్నాడని, వికలాంగుల హక్కుల సంఘం నాయకులు కూడా న్యాయా న్యాయాలను పరిశీలించాలని బాధితులు కోరుతున్నారు. మూడున్నరకు దశాబ్దాలుగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ కొళాయిని కూడా సుత్తితో బద్దలు కొట్టడం వంటి సంఘటనలను గమనించాలని, తమకు పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు.

## భారీ కేబుల్ వైర్ల దొంగతనం కేసు ఛేదించిన పెద్దపప్పూరు పోలీసులు

**- ఐదుగురు నిందితుల అరెస్ట్.. రూ.2 లక్షల విలువైన 800 మీటర్ల కేబుల్ స్వాధీనం**



**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, జూన్ 02 :**
రైతుల వ్యవసాయ మోటర్ల కేబుల్ వైర్లను దొంగతనం చేస్తున్న ముఠా గుట్టును పెద్దపప్పూరు పోలీసులు రట్టు చేశారు. ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ. 2,00,000/- విలువైన 800 మీటర్ల కేబుల్ వైరును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**కేసు వివరాలు:**

పెద్దపప్పూరు మండలం, సింగణగుట్టపల్లి గ్రామానికి చెందిన యంపలాకు జయరాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. 27.05.2026 రాత్రి వేళల్లో సింగణగుట్టపల్లి మరియు పరిసర గ్రామాల్లోని పొలాల్లో ఉన్న వ్యవసాయ మోటర్లకు, స్టార్టర్ బాక్సులకు మధ్య ఉన్న కేబుల్ వైర్లను గుర్తు తెలియని దొంగలు కత్తిరించి ఎత్తుకెళ్లారు. దీనిపై పెద్దపప్పూరు పి.ఎస్ లో జతీఅఎవ చీశ.31/2026 ఖ/o 303(2) దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నిందితుల వివరాలు (అందరూ తాడిపత్రి టౌన్, ట్రైలర్స్ కాలనీ నివాసితులు):సయ్యద్ ఖాజా, వయస్సు 23 సంవత్సరాలుసయ్యద్ మాబాష, వయస్సు 20 సంవత్సరాలుషేక్ మహమ్మద్ ఇర్ఫాన్, వయస్సు 19 సంవత్సరాలుసయ్యద్ సమీర్, వయస్సు 20 సంవత్సరాలు అచుకట్ల మహమ్మద్, వయస్సు 19 సంవత్సరాలు

**అరెస్ట్ మరియు రికవరీ:**



తాడిపత్రి అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ూూూ) శ్రీ రాజశ్రీ రోహిత్ కుమార్ చౌదరి పర్యవేక్షణలో... యాడికి సర్కిల్ ఇన్స్పెక్టర్ (జ×) ఖ. రామసుబ్బయ్య సూచనల మేరకు పెద్దపప్పూరు సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ రోజు (02.06.2026) మధ్యాహ్నం సుమారు 1:00 గంటల ప్రాంతంలో పెద్దపప్పూరు మండలం, ముచ్చుకోట గ్రామ శివారులోని సచివాలయం వద్ద నిందితులు దొంగిలించిన కేబుల్ వైరును విక్రయించేందుకు తరలిస్తుండగా, నమ్మదగిన సమాచారంతో పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 2,00,000/- విలువైన 800 మీటర్ల వ్యవసాయ కేబుల్ వైరును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. రైతుల మోటార్ల వైర్లను దొంగిలిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న ముఠాను త్వరితగతిన పట్టుకున్న సీఐ రామసుబ్బయ్య,ఎస్ఐ ఎ. చంద్రశేఖర్ రెడ్డి మరియు హెడ్ కానిస్టేబుల్ ఉమాశంకర్, హోమ్ గార్డ్ సిద్ధిబాషా, మరియు పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండండి

- -- బూత్ లెవల్ ఏజెంట్లకు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత సూచన
- -- ఓటు హక్కు పరిరక్షణలో మీ పాత్ర అత్యంత కీలకం
- -- అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా చూసుకోవాలి
- -- అధికార పార్టీలు అక్రమాలకు పాల్పడితే సమిష్టిగా అడ్డుకోవాలి
- -- వైసీపీ జిల్లా కార్యాలయంలో బీఎల్ఏలకు అవగాహన సదస్సు
- -- సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించిన ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ గోపీనాథ్








**అనంతపురం, కదిలించే వార్త, జూన్ 2 :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ)కు సాంకేతిక అవగాహన ఉండాలన్నారు. మంగళవారం నగరంలోని హెచ్ఎల్సీ కాలనీలో ఉన్న వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బీఎల్ఏలు, పార్టీ నేతలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే పరిస్థితులను పార్టీ నియమించిన ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ గోపీనాథ్ వివరించారు. ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీల పరిశీలన, డ్రాఫ్ట్ ఓటరు జాబితా పరిశీలన, క్లెయిమ్స్--అభ్యంతరాల దాఖలు ప్రక్రియ తదితర అంశాలపై సుదీర్ఘంగా తెలియజేశారు. జూన్ 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ విధానాన్ని వివరించారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చూడటంతో పాటు, ఎలాంటి పొరపాట్లు, అక్రమాలు చోటుచేసుకోకుండా బీఎల్ఏలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.

### ఓటు హక్కు పరిరక్షణలో బీఎల్ఏలు కీలకం : అనంత

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఓటు హక్కు పరిరక్షణలో బీఎల్ఏ (బూత్ లెవల్ ఏజెంట్లు)ల పాత్ర అత్యంత కీలకమని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఉపయోగించే వివిధ రకాల అప్లికేషన్ ఫారాలపై ఏజెంట్లకు పూర్తి పట్టు ఉండాలన్నారు. పార్టీ బూత్ స్థాయిలో బలంగా ఉండటం ఎన్నికల విజయానికి ఎంతో కీలకంగా మారుతుందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగినంత కాలం ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలన్నారు. డివిజన్లు, పంచాయతీ పరిధిలోని నాయకులతో బీఎల్ఏలు సమన్వయం చేసుకుని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం తరపున నియమితులయ్యే బీఎల్ఓలతో నిత్యం సమన్వయం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ఇలాంటి సమయంలో వైసీపీ మద్దతుదారులు, సానుభూతిపరుల ఓట్లు తొలగించే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు. బూత్ స్థాయిలో జరిగే ప్రతి పరిణామాన్ని నిశితంగా పరిశీలించాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి చోటివ్వద్దని సూచించారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల తొలగింపు వివాదాస్పదమైన విషయాన్ని గుర్తు చేశారు. ఎస్ఐఆర్ జరిగే సమయంలో అధికారులపై కూడా ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని, ఎక్కడైనా సమస్యలు వస్తే తక్షణం తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా పని చేయాలని తెలిపారు. అర్హత లేని వ్యక్తులు లేదా ఆ ప్రాంతంలో నివసించని వారి పేర్లు ఓటర్ల జాబితాలోకి రాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. వైసీపీ అనంతపురం నియోజకవర్గ పరిశీలకులు తిప్పేస్వామి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఐడీ కార్డుల వెరిఫికేషన్ వంద శాతం పూర్తయిందని, ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా చూడాలని సూచించారు.

## పుట్టపర్తి అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సీఎంను ప్రత్యేకంగా కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**- హంద్రీనీవా తొమ్మిదో ప్యాకేజీలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించండి**







**విజయవాడ, కదిలించే వార్త, (పుట్టపర్తి)జూన్ 2 :** పుట్టపర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి ప్రత్యేక సహకారం అందించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడును కోరారు. విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తాగునీరు, సాగునీరు, రహదారులు, మౌలిక వసతులు, పర్యాటక అభివృద్ధి హంద్రీనీవా సుజల స్రవంతి కాలువకు భూములు కోల్పోయిన రైతులకు పరిహారం వంటి అంశాలపై సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. ఆమడగూరు, ఓడిచెరువు, నల్లమాడ మండలాల సమగ్ర తాగునీటి పథకానికి రూ.298 కోట్లు మంజూరు చేయాలని, అలాగే పుట్టపర్తి మున్సిపాలిటీలో ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.80 కోట్లు కేటాయించాలని కోరారు. బుక్కపట్నం చెరువు ముంపు కారణంగా నష్టపోయిన పుట్టపర్తి, కొత్తచెరువు మండలాల రైతులకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధికి రూ.14 కోట్లు మంజూరు చేయాలని కోరారు. పుట్టపర్తి--నల్లమాడ--ఓడిచెరువు--మహమ్మదాబాద్--కొక్కంటి క్రాస్ వరకు జాతీయ రహదారి మంజూరు చేయాలని, అలాగే హంద్రీ-నీవా నీటిని చెరువులకు అందించేందుకు 193 చెరువులు, రెండు రిజర్వాయర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలను అనుసంధానిస్తూ పర్యాటక అభివృద్ధికి దోహదపడే విధంగా రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే సింధూర రెడ్డి కోరారు. ఎమ్మెల్యే ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ భేటీ పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా ఉండనుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో కీలక అభివృద్ధి పనులపై సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి

- - ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిసిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- - పేరూరు ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి
- - హంద్రీనీవా -పీఏబీఆర్ కాలువల అనుసంధానంపై మరోసారి సీఎం దృష్టికి
- - ఇంకా కొన్ని సమస్యలు, అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రికి వినతి పత్రం
- - సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు





**రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, జూన్ 02 :** రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని కీలక అభివృద్ధి పనులు, సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఉదయం ఎస్ఐఆర్ పై సీఎం చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో వీరు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రితో సచివాలయంలో వారు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇందులో ప్రధానంగా జీడిపల్లి - పేరూరు రిజర్వాయర్ కాలువ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం గురించి ప్రస్తావించారు. పరిటాల రవీంద్ర సాగునీటి పథకానికి 2018 లోనే భూసేకరణ చేశారని అయితే అప్పట్లో ప్రభుత్వం మారడం వల్ల వైసిపి వారు ఈ ప్రాజెక్టును పూర్తిగా పక్కన పడేశారన్నారు. ఈ ప్రాజెక్టు కోసం రైతులు ప్రభుత్వంపై నమ్మకంతో దాదాపు వెయ్యి ఎకరాల వరకు భూములు ఇచ్చారన్నారు. 2018-19లో కేవలం 95 ఎకరాలకు మాత్రమే రూ.5.20 కోట్ల పరిహారం చెల్లించగా, మిగిలిన 915 ఎకరాలకు సంబంధించిన సుమారు రూ.50.75 కోట్ల పరిహారం ఇప్పటికీ చెల్లించలేదన్నారు. భూములు కోల్పోయిన రైతులు గత ఎనిమిదేళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నారని.. భూములు కోల్పోవడంతో పాటు పంటల ఆదాయాన్ని కూడా కోల్పోయారన్నారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు 2025 మార్చి 30న సుమారు రూ.45 కోట్ల నష్టపరిహారం చెల్లించినప్పటికీ, అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుకు చెల్లించాల్సిన రూ.55 కోట్లలో కేవలం రూ.2 కోట్లు మాత్రమే విడుదల చేశారని..ఇంకా దాదాపు రూ.53 కోట్ల నష్టపరిహారం రైతులకు అందాల్సి ఉండటంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారాన్ని తక్షణమే విడుదల చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల రైతాంగానికి సాగు, తాగునీటి భద్రత కల్పించేందుకు హంద్రీనీవా మెయిన్ కెనాల్‌ను పీఏబీఆర్ కుడి కాలువతో అనుసంధానం చేయాలని కోరారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత కారణంగా పీఏబీఆర్ కెనాల్ పరిధిలోని చెరువులు పూర్తిస్థాయిలో నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ ఈ కాలువ ద్వారా రెండు జిల్లాల్లో 49 మైనర్ ఇరిగేషన్ చెరువులకు నీరు అందించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ ద్వారా వస్తున్న నీరు సరిపోవటం లేదని అందుకే హంద్రీనీవా కాలువ ద్వారా అనుసంధానం చేస్తే ఈ చెరువులకు పూర్తిస్థాయిలో నీరు అందించవచ్చన్నారు. 150 క్యూసెక్కుల నీటిని 70 రోజులపాటు విడుదల చేసే విధంగా 0.90 టీఎంసీ నీటి కేటాయింపు అవసరం ఉందని ఈ లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.4.50 కోట్ల వ్యయం అవసరమవుతుందన్నారు. మరోవైపు రాప్తాడు వ్యవసాయ మార్కెట్ కమిటీకి భూమి కేటాయింపుపై ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. ధర్మవరం నియోజకవర్గంలో రహదారి, వంతెన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధర్మవరం -- ఎన్.హెచ్ 42 రహదారిపై దెబ్బతిన్న కాజ్‌వేకు అత్యవసర మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కాజ్‌వే మరమ్మతుల కోసం రూ.90 లక్షలు మంజూరు చేయాలన్నారు. ధర్మవరం--ధర్మపురి రహదారిలో గంగమ్మగుడి సమీపంలో చిత్రావతి నదిపై ఉన్న లో-లెవల్ కాజ్‌వే స్థానంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.30 కోట్లు అవసరం ఉంటుందని వివరించారు. ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ చేసిన విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఇందులో కొన్నింటికి ఇప్పటికే ఆదేశించామని... మిగిలిన వాటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.



## పుట్టపర్తి చిత్రావతి రోడ్డులో చిల్డ్రన్ పార్కును సందర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**- రాజ్ పత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివనాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి**







పుట్టపర్తి, కదిలించే వార్త, జూన్ 2:

పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మంగళవారం పుట్టపర్తి పట్టణంలోని చిత్రావతి రోడ్డులో ఉన్న చిల్డ్రన్ పార్కును సందర్శించారు. పార్కులో ఏర్పాటు చేసిన వివిధ సౌకర్యాలను పరిశీలించి, చిన్నారు లకు మరింత ఉపయోగకరంగా ఉండే విధంగా నిర్వహణ చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రాజ్ పత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివనాథ్‌ను కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పుట్టపర్తి అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థల సహకారం కూడా ఎంతో అవసరమని మాజీ మంత్రి పేర్కొన్నారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రాజ్ పత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుపై పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

**-- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**






బుక్కపట్నం, కదిలించే వార్త, జూన్ 2:

బుక్కపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ, శ్రీ చౌడేశ్వరి తల్లి ఊరి జాతర మహోత్సవాలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు మరింత సేవ చేసేలా పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. నార్సింపల్లిలో యువకుడు సాయికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతితో ఆ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. అనంతరం నర్సింపల్లి గ్రామానికి చెందిన టీడీపీ మాజీ ఎంపీటీసీ కేశప్ప సోదరుడి కుమారుడు సాయి కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. మృతుని భౌతికయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పిస్తూ, పార్టీ మరియు తమ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బుచ్చయ్యగారిపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



బుక్కపట్నం, కదిలించే వార్త, జూన్ 02 :

శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం పరిధిలోని బుచ్చయ్యగారిపల్లి గ్రామ సచివాలయం-3 ను జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల తీరును స్వయంగా పరిశీలించేందుకు ఆయన ఈ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ సచివాలయ ప్రాంగణాన్ని, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులతో మరియు సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ క్రింది కీలక ఆదేశాలను జారీ చేశారు. సచివాలయ సిబ్బంది అంతా విధిగా సమయపాలన పాటించాలని, ప్రజలకు నిర్దేశిత సమయాల్లో సేవలు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. కార్యాలయ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సచివాలయ వ్యవస్థ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ జవాబుదారీతనంతో పనిచేయాలని చెప్పారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710